## WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, మన్యం (పార్వతీపురం)

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజనల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com

సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365



# మనం

జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి

ఉత్తరాంధ్ర జిల్లాలు


గురువారం | 26 | మార్చి | 2026 | పేజీలు : 12






2వ పేజీలో

## ఏయూ స్నాతకోత్సవం లో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్



## వ్యవసాయంలో గ్లోబల్ కనెక్ట్.. సింగపూర్‌తో ఏపీ చర్చలు

3వ పేజీలో



2వ పేజీలో

## సమన్వయంతో అనకాపల్లిని 'గంజాయి రహిత జిల్లా'గా మారుద్దాం : కలెక్టర్ విజయ కృష్ణన్



2వ పేజీలో

## కలెక్టరేట్ లో సెమీ సింథటిక్ డ్రగ్స్ నిర్మూలనపై సమావేశం : కలెక్టర్ ఎం ఎన్ హరేంద్ర ప్రసాద్ ,సిపి శంఖబ్రత బాగ్చి






## గ్యాస్ వాణిజ్య స్థావరాలపై దాడులు





2వ పేజీలో

# ఏయూ స్నాతకోత్సవం లో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

ఒకటి తరువాయి

విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 25 : విశాఖపట్నం ఏ యూ కన్వెన్షన్ సెంటర్లో బుధవారం నిర్వహించిన ఆంధ్ర విశ్వ కళా పరిషత్ 91, 92వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సభికులను ఉద్దేశించి ప్రసంగించారు. స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్, ఏయూ పూర్వ విద్యార్థి డాక్టర్ పూర్ణచంద్రరావు సగ్గుర్తి, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత తల్లావజఝుల పతంజలి శాస్త్రి హాజరయ్యారు.పాల్గొన్న వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్, ఏయూ రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, అకడమిక్ డీన్ ఆచార్య కె. శ్రీనివాస రావు, ప్రిన్సిపాళ్లు, ఆచార్యులు, పూర్వ వీసీలు ప్రముఖులు,జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి పాల్గొన్నారు. స్నాతకోత్సవంలో ఇద్దరు ఆచార్యులకు బెస్ట్ రీసెర్చ్ అవార్డులు, 17 మందికి పిహెచ్‌డిలో రీసెర్చ్ మెడల్స్, 13 మందికి రీసెర్చ్ ప్రైజ్‌లు ప్రదానం చేశారు. 7గురు ఎం.ఫిల్ డిగ్రీలను, 441 మంది పిహెచ్‌డి డిగ్రీలను అందుకున్నారు.యూజీ పీజీ మెడల్స్ 174, యూజీ పీజీ ప్రైజులు 437, మెత్తం యూజీ పీజీ ప్రైజులు, మెడల్స్ 148 మంది స్వీకరించారు.

## కలెక్టరేట్ లో సెమీ సింథటిక్ డ్రగ్స్ నిర్మూలనపై సమావేశం : కలెక్టర్ ఎం ఎన్ హరేంద్ర ప్రసాద్ ,సిపి శంఖబ్రత బాగ్చి




ఒకటి తరువాయి

విశాఖపట్నం , మార్చి 25 ( మనం న్యూస్ ) : విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంద్ర ప్రసాద్, అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ డా. శంఖబ్రత బాగ్చి, ఆధ్వర్యంలో కలెక్టర్ సమావేశమందిరంలో ఎన్ సి ఓ ఆర్ డి సమావేశం నిర్వహించారు.ఈ కో-ఆర్డినేషన్ సమావేశంలో జిల్లాలో గంజాయి మరియు ఇతర సింథటిక్ డ్రగ్స్, సెమీ సింథటిక్ డ్రగ్స్ రవాణా నిర్మూలించడం. పై చర్చించారు.జిల్లా రెవెన్యూ, పోలీసు, ఎన్.సి.బి, విద్యా,వైద్య కస్టమ్స్ ,డ్రగ్ ఇన్స్పెక్టర్లు పోర్టు,కస్టమ్స్, ఈగల్ అధికారులు,రోడ్ ఉ ట్రాన్స్పోర్ట్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా నందు నార్కో మరియు ఇతర సింథటిక్ డ్రగ్స్ రవాణా పూర్తిగా నిర్వీర్యం చేయడం పై చర్చించారు, పాఠశాలలు మరియు కళాశాలల్లో ఈగల్ టీమ్‌లు మరియు ఈగల్ క్లబ్‌ల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవ్వారు.సీపీ నగరంలోని ఉన్న వ్యసన విముక్తి కేంద్రాలు డ్రగ్-వ్యసన విముక్తి కేంద్రాల పనితీరు పై, వాటి బలోపేతం పై చర్చించారు, అదేవిధంగా నగర రైల్వే స్టేషన్ల వద్ద లగేజీ స్కానింగ్ మిషన్ల ఏర్పాటు, నగరంలోని నిర్మానుష్య ప్రాంతాల వద్ద పొదలు తొలగింపు, తగు లైటింగ్ ఏర్పాటు, అనుమానిత ప్రాంతాలలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు పై చర్చించి తగు కార్యాచరణ రూపొందించారు.

# సమన్వయంతో అనకాపల్లిని 'గంజాయి రహిత జిల్లా'గా మారుద్దాం : కలెక్టర్ విజయ కృష్ణన్

ఒకటి తరువాయి



**- 19 డ్రోన్లతో 72 హాట్ స్పాట్ ప్రదేశాల్లో నిఘా - 17,653 కేజీల గంజాయి ధ్వంసం**
**- రూ.1.11 కోట్ల విలువైన స్మగ్లర్ల ఆస్తుల ఫ్రీజ్ - 41 మందికి కఠిన కారాగార శిక్ష**
**- సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1972ని సంప్రదించండి**

అనకాపల్లి , మార్చి 25 ( మనం న్యూస్ ) : డ్రగ్స్ మరియు గంజాయి రవాణాను పూర్తిగా అరికట్టి, అనకాపల్లి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన నార్కో కో-ఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌కార్డ్) జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్ లతో కలిసి జిల్లాలో అమలవుతున్న కఠిన చర్యలను సమీక్షించారు. జిల్లాలోని గంజాయి అక్రమ రవాణా మార్గాలు మరియు 72 అనుమానాస్పద 'హాట్ స్పాట్' ప్రదేశాల్లో 19 డ్రోన్ల సహాయంతో నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. గంజాయి స్మగ్లర్ల నడ్డి విరిచేలా.. అక్రమ రవాణాకు పాల్పడుతున్న 6 గురు నిందితుల నుండి సుమారు రూ. 1,11,41,100/- విలువైన ఆస్తులను ఫ్రీజ్ చేయడం జరిగింది. భారీగా గంజాయి ధ్వంసం: మొత్తం 333 గంజాయి కేసులకు సంబంధించి స్వాధీనం చేసుకున్న 17,653 కేజీల గంజాయి మరియు 10 లీటర్ల ఆశిష్ ఆయిల్ ను అధికారికంగా ధ్వంసం చేశారు. పిట్ ఎన్.డి.పి.ఎస్ 10 మంది, పి.డి యాక్ట్ 7 అమలు చేసి, మొత్తం 17 మందిని జైలుకు పంపించడం జరిగింది. శిక్షలు ఉ వారెంట్లు: 25 గంజాయి కేసుల్లో విచారణ వేగవంతం చేసి, 41 మంది నిందితులకు 5 నుండి 20 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నారు. అలాగే 100 మంది పరారీలో ఉన్న నిందితులను అరెస్ట్ చేసి, 230 నాన్-బెయిలబుల్ వారెంట్లను అమలు చేశారు. విద్యాసంస్థలపై ప్రత్యేక నిఘా: విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మరియు బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టళ్లను సంబంధిత శాఖల అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాసంస్థల పరిసరాల్లో నిఘా ఉంచేందుకు 'ఈగల్ క్లబ్'లను చురుగ్గా నిర్వహించాలని సూచించారు. ఎస్పీ తుహిన్ సిన్హా వివరణ: 2025 -26 ఇప్పటివరకు 158 కేసులు నమోదు చేసి, 492 మందిని అరెస్ట్ చేశామని ఎస్పీ తెలిపారు. జిల్లా సరిహద్దుల్లోని డౌనూరు, తాడిపర్తి, కోనాం, భీమవరం మరియు శ్రీరాంపురం వంటి ప్రాంతాల్లో శాశ్వత చెక్‌పోస్టులు, 38 డైనమిక్ తనిఖీలు నిరంతరం పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

**ప్రజలకు విజ్ఞప్తి:**

గంజాయి లేదా డ్రగ్స్ కు సంబంధించిన ఏ చిన్న సమాచారం ఉన్నా టోల్ ఫ్రీ నంబర్ 1972 కి తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వై.సత్యనారాయణ రావు, ఎక్సైజ్ అధికారి వి.సుధీర్, ఆర్డీఓ షేక్ అయిషా, ఎస్.బి డీఎస్పీ శ్రీ జీ.ఆర్.ఆర్.మోహన్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి, ఎస్.బి ఇన్స్పెక్టర్ బాల సూర్యారావు, కొత్తకోట సీఐ కోటేశ్వరరావు, కె.కోటపాడు ఇన్స్పెక్టర్ కృష్ణ, ఎన్డిపిఎస్ సెల్ ఇన్స్పెక్టర్ రమేష్, ఈగల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ నాయుడు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్యాస్ వాణిజ్య స్థావరాలపై దాడులు

ఒకటి తరువాయి

విశాఖపట్నం ( మార్చి 25 మనం న్యూస్ ) : విశాఖ జిల్లా లో బుధవారం విజిలెన్స్ ఉ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సర్కిల్ I చెకింగ్ ఇన్స్పెక్టర్లు సంయుక్తంగా బర్మా క్యాంప్, కప్పరాడ, కంచరపాలెం ప్రాంతాలలో అలాగే సర్కిల్ -II పరిధిలోని 11 ఎల్ పి గ్యాస్ వాణిజ్య స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగముగా గృహ వినియోగ సిలిండర్ ల ను వాణిజ్య అవసరాలకు దుర్వినియోగం చేస్తున్న వాణిజ్య స్థావరాల ప్రతివాదుల పై అవసర సరుకుల చట్టం, 1955 (ఈసీ యాక్ట్ ) సెక్షన్ 6ఏ క్రింద 6 కేసులు నమోదు చేసి 21 గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో అసిస్టెంట్ సప్లై ఆఫీసర్, చెకింగ్ ఇన్స్పెక్టర్లు మరియు విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పాల్గొన్నారు.



# మూలపేట పోర్టు నిర్మాణ ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదే

**పాతపట్నం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకంగా నిలిచే మూలపేట పోర్టు నిర్మాణ ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు రెడ్డి శాంతి పేర్కొన్నారు. పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలోనే మూలపేట పోర్టుకు శంకుస్థాపన జరిగిందని, ఇప్పటికే సుమారు 80 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. రాష్ట్ర సముద్ర తీరాన్ని ఆర్థిక వనరుగా భావించి చేపట్టిన నాలుగు కొత్త పోర్టుల్లో మూలపేట పోర్టు అత్యంత ప్రాధాన్యమైందని అన్నారు. ఈ పోర్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 35 వేల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని, జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెంది వలసలు తగ్గే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాకు పెద్ద పరిశ్రమలు, జాతీయ స్థాయి విద్యాసంస్థలు తీసుకురాని టీడీపీ నాయకులు పోర్టు నిర్మాణంపై తమకే కీర్తి దక్కిందని చెప్పుకోవడం హాస్యాస్పదమని విమర్శించారు. అభివృద్ధిపై స్పష్టమైన దృష్టి లేకుండా పాలన సాగించిన టీడీపీ చరిత్ర ప్రజలకు తెలిసినదేనని వ్యాఖ్యానించారు. ప్రస్తుత పాలకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ, ఈ నెల 30న ఉదయం 10 గంటలకు సోమవారం. మూలపేట పోర్టు సందర్శనకు రావాలని పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి




**రంపచోడవరం , మార్చి 25 ( మనం న్యూస్ ) :** గిరిజన సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి, అన్నారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ హాలు -1 నందు గిరిజన సంక్షేమ శాఖాధి కారుల సమీక్షా సమావేశం గిరిజన సంక్షేమ శాఖ సహాయ కార్యదర్శి నాగ మునియ్య, ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ గిరిజన జాతుల సంక్షేమ, అభివృద్ధికి ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల అమలు తీరుపై అధికారులతో మాట్లాడారు. ఇప్పటివరకు నిర్వహించిన సమావేశాలు ఆయా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు పై ఆరా తీసారు. గిరిజన ప్రాంతంలో విద్యా వైద్యం సేవల్లో పూర్తి పారదర్శకంగా ఉండాలని సూచించారు. ఆశ్రమ, గురుకుల విద్యాలయాల్లో మౌళిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ లేకుండా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. గిరిజన యూనివర్సిటీ, గిరిజన మ్యూజియం ఏర్పాటులో ఇప్పటి వరకు చేపట్టిన పనులు వివరాలు ఇంకా చేయాల్సిన పనులు పై సమీక్ష చేశారు. చాలా మట్టుకు నకిలీ గిరిజన ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగాలు చేస్తున్న వారిపై డిలీస్సీ , ఎస్ ఎల్ సి ఎస్ లలో అపరిష్కృతంగా ఉన్న కేసులను ఎందుకు సంవత్సరాల తరబడి విచారణ జాప్యం పెడుతున్నారో వెంటనే విచారణ ప్రక్రియలు పూర్తి చేయాలని ఆదేశించారు. గిరిజన సహకార సంస్థల అధీనంలో పలు భవనాలు శిధిల స్థితిలో ఉన్నాయని వాటిని కొత్తగా మంజూరు చేయాలని సూచిం చారు. గిరిజన విద్యాలయాల్లో అందించే అన్ని రాయితీలు విద్యార్థు లకు అందేలా చూడాల న్నారు. ట్రైకర్ రుణాల విషయమై సమీక్షించారు. గిరిజన సంక్షేమా భివృద్ధికి సంబంధించిన సమగ్ర సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా వ్యవహరించాలని సూచించారు.

# వ్యవసాయంలో గ్లోబల్ కనెక్ట్.. సింగపూర్‌తో ఏపీ చర్చలు

**ఒకటి తరువాయి**

- సింగపూర్ ప్రతినిధులతో మంత్రి అచ్చెన్నాయుడు వీడియో కాన్ఫరెన్స్
- డేటా ఆధారిత పాలసీల దిశగా అడుగులు
- ఎగుమతుల పెంపు, పెట్టుబడుల ఆకర్షణపై మంత్రి వివరణ
- తీర ప్రాంత అభివృద్ధి, మత్స్య రంగంపై ప్రత్యేక దృష్టి
- వ్యవసాయం, ఆహార భద్రత, సరఫరా వ్యవస్థలపై విస్తృత చర్చలు
- ఫుడ్ సెక్యూరిటీ నుంచి లాజిస్టిక్స్ వరకూ.. సమగ్ర చర్చలు జరిపిన మంత్రి అచ్చెన్న




**అమరావతి/ విజయవాడ , మార్చి 25 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సింగపూర్ దేశ ప్రతినిధులతో బుధవారం విజయవాడ క్యాంప్ కార్యాలయం నుండి కీలక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ రంగంలో గ్లోబల్ కనెక్టివిటీ, ఆహార భద్రత, సరఫరా వ్యవస్థలు, ఆధునిక సాంకేతికత వినియోగంపై విస్తృతంగా చర్చించారు. సింగపూర్ దేశం తన అవసరాల కోసం సుమారు 80 శాతం ఆహార ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో, ఆ దేశం అనుసరిస్తున్న ఆహార భద్రతా విధానాలు, నిల్వ పద్ధతులు, సరఫరా అనుబంధాల నిర్వహణపై మంత్రి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆహార ఉత్పత్తుల సంరక్షణ చర్యలు, సమయానికి సరఫరా, సమర్థవంతమైన రవాణా నిర్వహణపై సింగపూర్ ప్రతినిధులు అమలు చేస్తున్న విధానాలను వారు వివరించారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి ఉన్న అవకాశాలు, ఎగుమతుల పెంపు, ఆధునిక సాంకేతికత వినియోగం, పెట్టుబడుల ఆహ్వానం వంటి అంశాలపై మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. రైతులకు లాభసాటి ధరలు అందించే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. పబ్లిక్ పాలసీల రూపకల్పనలో సాధారణ ప్రజల అభిప్రాయాలను ఎలా సేకరిస్తారు, వాటిని ఎలా అమలు చేస్తారు అనే అంశంపై ఇరు పక్షాల మధ్య చర్చ జరిగింది. సింగపూర్ ప్రతినిధులు డేటా అనలిసిస్, యుటిలైజేషన్ ద్వారా పాలసీలను ఎలా రూపొందిస్తారో వివరించారు. ఈ విధానాలను రాష్ట్రంలో కూడా అమలు చేసే అవకాశాలపై మంత్రి ఆసక్తి వ్యక్తం చేశారు. సముద్ర తీర ప్రాంత అభివృద్ధి, తీర ప్రాంత వ్యవసాయం, మత్స్య రంగానికి సంబంధించిన అవకాశాలు, తీర ప్రాంత మౌలిక సదుపాయాల పెంపు వంటి అంశాలపై కూడా చర్చించారు. సింగపూర్ లో అమలు చేస్తున్న ఆధునిక తీర అభివృద్ధి నమూనాలను రాష్ట్రంలో అనుసరించే అవకాశాలను పరిశీలించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కోల్డ్ స్టోరేజ్ మేనేజ్‌మెంట్ పై కూడా ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఆహార ఉత్పత్తుల నిల్వ, నాణ్యత పరిరక్షణ, నష్టాలను తగ్గించే విధానాలు, ఆధునిక కోల్డ్ చైన్ వ్యవస్థలపై ఇరు వర్గాలు ప్రశ్నలు అడిగి సమాధానాలు ఇచ్చుకున్నారు. ఈ రంగంలో సాంకేతిక సహకారం పెంపుపై చర్చించారు. ఇరు దేశాల మధ్య వ్యవసాయ రంగంలో సహకారం, జ్ఞాన మార్పిడి, పెట్టుబడుల అవకాశాలు మరింత బలోపేతం అవుతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆధునిక వ్యవసాయ విధానాలు, సరఫరా వ్యవస్థలను మెరుగుపరచడానికి ఈ చర్చలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆఫిషియో, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, సింగపూర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి జన్మదిన వేడుకలు



**శృంగవరపుకోట , మార్చి 25 ( మనం న్యూస్ ) :** శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి జన్మదిన వేడుకలు బుధవారం నియోజకవర్గవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. ఎల్.కోటలోని ఆమె నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నుంచి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు ప్రజలు తరలివచ్చి ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనపై చూపిస్తున్న ఈ ప్రేమాభిమానాలు ఎంతో సంతృప్తిని ఇస్తున్నాయని, నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం అంకితభావంతో కృషి చేస్తానని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ చూసినా రోడ్లు పెద్ద పెద్ద గుంతలు ఉండేవని తమ కూటమి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గం మొత్తం ప్రతి గ్రామంలోనూ కొత్త రోడ్లు వేశామని అంతే కాకుండా స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి రాష్ట్రంలో వారు ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పించామని చెప్పారు. అనంతరం కొత్తవలసలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని అభిమానులు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. కార్యకర్త ల ఉత్సాహాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారం దరికీ భోజన సౌకర్యం కల్పించారు. నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు సత్కారం



**భీమునిపట్నం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** భీమునిపట్నం గ్రామ దేవత నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవాలు సందర్భంగా మెరుగైన సేవలు అందించిన ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులకు జోనల్ కమిషనర్ విజయ కుమార్ ఘనంగా సత్కరించారు. ప్రతి రోజు ఉదయం గం. 3:00 లకు విధులకు హాజరు అయ్యి మెయిన్ రోడ్ లు శుభ్రం చేసే పారిశుధ్య కార్మికులు పి.వెంకట లక్ష్మి, సి హెచ్.రాధ, వి.లక్ష్మి ల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమం లో మలేరియా ఇన్స్పెక్టర్ ఎస్.సూరిబాబు, సానిటరీ ఇన్స్పెక్టర్ జి .శివ, పబ్లిక్ హెల్త్ మేస్త్రి ఆర్. రవి, మరియు వార్డు పారిశుధ్య మరియు పర్యావరణ కార్యదర్శులు మనోజ్, ప్రసాద్, త్రివేణి, సురేష్ పాల్గొన్నారు.

# ఎ.ఎల్.పురం వారపు సంత ఆశీల వసూలు హక్కులు కేటాయింపు




**గొలుగొండ మార్చి , మార్చి 25 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలం ఎ.ఎల్.పురం: గ్రామంలో ప్రతి సోమవారం నిర్వహించే వారపు సంత/డైలీ సంత ఆశీల వసూలుకు సంబంధించిన వేలం పాట నిర్వహించామని గొలుగొండ ఎంపీడీవో శ్రీనివాసరావు.. గత సంవత్సరం పాట రూ.1,75,000/- ఉండగా, ఈసారి 3 శాతం పెంపుతో రూ.1,80,250/-లకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించారు.గతంలో మార్చి 21న నిర్వహించిన వేలంలో ఒక్కరే హాజరుకాగా, ఈరోజు నిర్వహించిన వేలంలో కూడా ఒక్కరే పాల్గొన్నారని ఇతరులు ముందుకు రాకపోవడంతో లింగంపేటకు చెందిన శ్రీ మరిసా అప్పలనాయుడు (తండ్రి వెంకునాయుడు)కు సంత ఆశీల వసూలు హక్కులు కేటాయిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నామని అయన తెలిపారు..

# కేజీహెచ్ లో 2 డయాలసిస్ యూనిట్ ప్రారంభం



**విశాఖపట్నం, మార్చి 25 ( మనం న్యూస్ )** విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీ / కింగ్ జార్జ్ హాస్పిటల్, విశాఖపట్నం జనరల్ మెడిసిన్ విభాగం, ఆకస్మిక మరియు దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు నూతన డయాలిసిస్ యూనిట్ ప్రారంభించబడిన విషయాన్ని ఆనందంతో ప్రకటిస్తోంది.ఈ డయాలిసిస్ యూనిట్ ఆధునిక యంత్రాలు మరియు సదుపాయాలతో అమర్చబడి, సమర్థవంతమైన మరియు సురక్షితమైన హీమోడయాలిసిస్ చికిత్సలను అందించేందుకు రూపొందించబడింది. దీని ద్వారా ప్రస్తుతం ఉన్న సదుపాయాలపై భారం తగ్గి, రోగుల చికిత్స ఫలితాలు మెరుగుపడతాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా.ఐ.వాణి, సూపరింటెండెంట్, కింగ్ జార్జ్ హాస్పిటల్, డా. జి. ప్రసాద్, నెఫ్రోలజీ విభాగాధిపతి, డా. డి. రాధాకృష్ణన్ జనరల్ మెడిసిన్ విభాగాధిపతి , సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు. నిరంతరం డయాలిసిస్ అవసరమయ్యే రోగులకు, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, చికిత్స అందుబాటులోకి వచ్చినది.

## నేడు సుజన కోటలో ఎన్‌డిఆర్ ఎఫ్ మాక్ డ్రిల్



**ముంచంగిపుట్టు , మార్చి 25 ( మనం న్యూస్ ) :** ఈనెల 26 గురువారం సుజన కోటలో ఎన్డీఆర్ఎఫ్ బృందం మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్టు ముంచంగిపుట్టు తహసిల్దార్ భాస్కర్ అప్పారావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టరు ఏఎస్ దినేష్ కుమార్, వారి 10 వ, బి ఎన్,ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం కమాండెంట్ వివిఎన్ ప్రసన్న ఆధ్వర్యంలో ముంచంగిపుట్టు మండలం లోని సుజనకోట లో ఉదయం 10.00 గంటలకు మాక్ డ్రిల్ నిర్వహిం చెదరనీ, మండలంలో గల అందరు ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు, ప్రజలు హాజరు కావలెనన్నారు. విపత్తుల సమయములో తీసుకోవలసిన అత్యవసర చర్యలు గూర్చి అవగాహన కల్పించుటకు మాక్ డ్రిల్ నిర్వహించెదరనీ ప్రతి ఒక్కరూ పాల్గొని అవగాహన కల్పించుకోవాలని ఆయన కోరారు.

## దుప్పితూరు గ్రామంలో సీతారామ కళ్యాణానికి పెళ్లిలాట వేశారు

**అచ్యుతాపురం , మార్చి 25 ( మనం న్యూస్ ) :**దుప్పితూరు గ్రామంలో శ్రీ సీతారాములు వారి కళ్యాణం మహోత్సవం సందర్భంగా స్వామివారి కి కళ్యాణరాట ఈరోజు ఉదయం గ,,09. 30 ని,, లకు వేద పండితులు, గ్రామ పెద్దలు సమక్షం లో రాట వేయ డం జరిగింది,మరియు కార్యక్రమానికి గ్రామ పెద్దలు ప్రజలందరూ సమక్షం లో జరిగింది మరియు ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు లో ఉత్సవ కమి టీ చైర్మన్ దేశం శెట్టి పైడి నాయుడు టతాతీలుఈ గ్రామ సర్పంచ్ దేశం శెట్టి శంకర్రావు, మాజీ సర్పంచ్ దేశంశెట్టి పైడియ్య నాయుడు ఉప సర్పంచ్ దేశం శెట్టి ఈశ్వరావు, మాజీ సర్పంచ్ ప్రగడ రాము తనయుడు ప్రగడ జూనియర్ నాగేశ్వరావు, ప్రజలు పాల్గొని ఈ యొక్క కార్యక్రమం జరిగింది.

# అప్పన్న ఆలయానికి లక్ష విరాళం అందజేసిన ప్రవాస భారతీయుడు



**సింహాచలం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** సింహాచల పుణ్యక్షేత్రంలోని శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి చందన సమర్పణ (చందనోత్సవం) నిమిత్తం టెక్సాస్ (యు ఎస్ ఏ) నివాసి, ప్రవాస భారతీయులు ఆకుండి గీతాకృష్ణ మోహన్ – సుజాత దంపతులు భారీ విరాళాన్ని అందజేశారు.బుధవారం దేవస్థాన కార్యాలయంలో వారు రూ. 1,00,000/- నగదును దేవస్థాన కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు అందజేసి, దానికి సంబంధించిన రసీదును పొందారు.స్వామివారి చందన సమర్పణ నిధి కోసం. విరాళం అందజేసిన అనంతరం దాతలకు దేవస్థానం వారు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు.

# అప్పన్న ఆలయం లో కారుణ్య నియామకం

**- రికార్డు అసిస్టెంట్‌గా త్రిదేవ్ సాయి రాజ్ నియామకం**



**సింహాచలం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలంలో కారుణ్య నియామక పథకం నియామకం జరిగినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె. వెంకటరావు, ఒక ప్రకటనలో తెలిపారు.దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, దివంగత అల్లూరి మణి కుమారుడైన అల్లూరి త్రిదేవ్ సాయి రాజ్ ను 'రికార్డు అసిస్టెంట్ గా నియమించడం జరిగింది.అభ్యర్థి తన ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ మరియు నోటరీ అఫిడవిట్‌తో 30 రోజులలోపు సింహాచలం దేవస్థానం కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఈఓ ఆదేశించారు.

# బుచ్చయ్య పేటలో బహిర్గతమైన వర్గ విభేదాలు..!? నిలిచిన రహదారి పనులు!



**బుచ్చయ్యపేట , మార్చి 25 ( మనం న్యూస్ ) :**మొన్నటి వరకు గుర్తు చప్పుడుగా ఉన్న వర్గ విభేదాలు రహదారి నిర్మాణం పనుల పేరుతో బహిర్గతమయ్యాయి. చోడవరం ఎమ్మెల్యే వర్గ విభేదాలకు ప్రాధాన్యతీస్తున్నారని ఒక వర్గానికి ప్రాధాన్యతినస్తూ మరో వర్గాన్ని పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిన్నటి వరకు లోల లోపల ఉన్న వర్గ పోరు గురువారం రోడ్డుపై బైఠాయించడంతో బహిర్గతమయింది. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలంలోని వడ్డాది గ్రామంలో సుమారు 55 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామంలోని సీసీ రోడ్డు నిర్మాణ పనులు కు కూటమినేతలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన విషయం తెలిసిందే అయితే రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అయిన బత్తుల తాతయ్య బాబు కు చెందిన నాయకులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పనులు ప్రారంభించడం పట్ల బుధవారం తాతయ్య బాబు వర్గీయులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు తమ ఫోన్లకు స్పందించడం లేదని వర్గ విభేదాలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే వద్దకు వెళ్లడానికి తాము సిద్ధమని మిగతా వర్గం కూడా వస్తే ఎమ్మెల్యే దగ్గరే పంచాయతీ తేల్చుకుందామని అంతవరకు పనులు జరగడానికి వీలు లేదని రోడ్డుపై బైఠాయించి పనులను అడ్డుకోవడం జరిగింది.

## నెల్లిచెరువులో నిర్మాణాల ప్లాన్ అప్రూవ్డ్ కాపీలు ఇవ్వండి

- నెల్లిచెరువులో అక్రమంగా పక్కా భవనాల నిర్మాణాలు
- సమాచార హక్కు చట్టంలో కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పార్వతీపురం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 25 :** జిల్లా కేంద్రం పార్వతీపురం పట్టణంలోని నెల్లి చెరువులో నిర్మితమైన పక్కాభవనాలకు సంబంధించిన ప్లాన్ అప్రూవ్డ్ కాపీలు కావాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, ఓబీసీ చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంలో సమాచారాన్ని కోరారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం అధికారి పి. ఎస్.లక్ష్మి కుమార్ కు దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానాలు సైతం చెరువుల్లో నిర్మాణాలు జరగరాదని చెప్పినప్పటికీ పార్వతీపురం లో మాత్రం అందుకు విరుద్ధంగా చెరువుల్లో పక్క భవనాలు నిర్మాణాలు జరుగుతున్నాయి అన్నారు. ఇటీవల తమ పరిశీలనలో నెల్లి చెరువులో దాదాపు 20 పక్కా భవనాలు వెలసినట్లు పేర్కొన్నారు. చెరువులో అక్రమంగా నిర్మితమైన ఆయా భవనాలకు పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు ఎవరిచ్చారు అనేది తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టంలో అడగడం జరిగిందన్నారు. అలాగే భవన నిర్మాణానికి అవసరమైన ప్లాన్ అప్రూవల్ ఏ అధికారి చేశారన్న విషయాన్ని తెలుసుకునేందుకు ఆయా భవనాల ప్లాన్ అప్రూవ్డ్ కాపీలను కూడా అడగడం జరిగిందన్నారు. కళ్ళ ముందే పట్టపగలే చెరువుల్లో పక్కా నిర్మాణాలు జరుగుతుంటే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. దీన్ని బట్టి చూస్తే అధికారులు ప్రమేయంతోనే నిర్మాణాలు జరిగినట్లు అనుమానించడం తప్పడం లేదు అన్నారు. చెరువులో జరిగిన పక్కా భవనాలు ప్రారంభానికి నాయకులు వెళ్లడం కోసం మెరుపు అన్నారు. పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి నెల్లి చెరువులో జరిగిన ఆక్రమణలు, అక్రమ భవన నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి నాయకులు మర్చిపోరాదు అన్నారు.

## ఉత్తరాంధ్రలో పారిశ్రామిక స్వర్ణయుగం ప్రారంభం : ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

**పాతపట్నం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు. ఆయన మాట్లాడుతూ. ఉత్తరాంధ్ర లో పారిశ్రామిక స్వర్ణయుగం ప్రారంభమైందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఐ.టీ. పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్‌ల సమష్టి కృషితో ఈ ప్రాంత రూపురేఖలు మారిపోనున్నాయని పేర్కొన్నారు. రూ. 1,35,964 కోట్లతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టు ఏపీలో ఏర్పాటు కావడం ఉత్తరాంధ్ర యువతకు వరం అని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అభివర్ణించారు. ఇది కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదని, ఉత్తరాంధ్ర యువత భవిష్యత్తును మార్చే గని అని



పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి పైగా ఉపాధి లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేష్ పెట్టుబడిదారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, అతి తక్కువ కాలంలో అనుమతులు మంజూరు చేయించి ఈ భారీ ప్రాజెక్టును పట్టాలెక్కించారని ఆయన ప్రశంసించారు. ఒక జూమ్ కాల్‌తో ఇంతటి భారీ పెట్టుబడిని రాష్ట్రానికి తీసుకురావడం మంత్రి సమర్థతకు నిదర్శనమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ ప్లాంట్ ఏర్పాటుతో ఎంఎస్ఎంఇ.చిన్న పరిశ్రమలు మరియు లాజిస్టిక్స్ రంగాలు పుంజుకుంటాయని ఎమ్మెల్యే వివరించారు. క్యాప్టివ్ పోర్టు, రహదారుల అనుసంధానం వల్ల ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం దూసుకుపోతోందని ఆయన తెలిపారు. అవకాశాలను ఉపయోగించుకోవడానికి యువత సిద్ధంగా ఉండాలని, స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ద్వారా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సూచించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ మనందరి బాధ్యత



**అచ్యుతాపురం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** పాఠశాలల పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతని ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) నాయకులు అన్నారు. బుధవారం జగ్గన్నపేట గ్రామంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక నాయకులు మారిశెట్టి వెంకటఅప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అనేక మంది అత్యున్నత శిఖరాలను అధిరోహించారని, ప్రభుత్వ బడులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాము ఉప్పాడ మాట్లాడుతూ ఉచితంగా నాణ్యమైన విద్యను పొందడం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కని తెలిపారు.

రాజ్యాంగం పేర్కొన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం సాధ్యమవ్వాలంటే ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్య కార్పొరేటీకరణ వల్ల విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రుల ఆర్థిక స్థితిపై ఆధారపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఇది బాలల హక్కులకు విఘాతం కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కృష్ణ, ఆడారి సాంబశివ, మళ్ల ఆదినారాయణ, పరదేశిరావు, బొడ్డేడ రామ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరకట్నం నిర్మూలన చట్టంపై అవగాహన



**విశాఖపట్నం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ అమరావతి వారి మార్గదర్శకాలకు అనుగుణంగా చిన్నశెట్టి రాజు, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, విశాఖపట్నం వారి సూచనల మేరకు ఉదయం 10:00 గంటలకు అక్కయ్యపాలెంలోని శక్తి సదన్ వద్ద వరకట్న వేధింపుల నిర్మూలన, చట్టాల అమలు, సంస్థాగత' స్పందనను బలోపేతం చేయడంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్. సన్యాసి నాయుడు మాట్లాడుతూ, వరకట్నం అనేది సమాజానికి పట్టిన చీడ అని, దీనిని అరికట్టడానికి మహిళలు తమకు ఉన్న చట్టపరమైన హక్కులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వి. రామలక్ష్మి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ కె. కవిత, జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ చల్లా సంతోషి కుమారి, గృహ హింస నిరోధక చట్టం సోషల్ కౌన్సిలర్ బి.డి. జ్యోతి లత పాల్గొని మహిళా రక్షణ చట్టాల గురించి వివరించారు.సాయంత్రం 4:00 గంటలకు మాధవధారలోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని మరో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్. సన్యాసి నాయుడు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా నీటి వనరులను కలుషితం కాకుండా కాపాడుకోవడానికి ఉన్న చట్టపరమైన నిబంధనల గురించి అవగాహన కల్పించారు నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, జల వనరులను కలుషితం కాకుండా కాపాడుకోవడం మన బాధ్యత అని పెరుగుతున్న నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడాలని, జల సంరక్షణను ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఈ సందర్భంగా అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, సిబ్బంది పర్యావరణ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ మందిరం నిర్మాణానికి శంకుస్థాపన



**ఆనందపురం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం రామవరం గ్రామపంచాయతీ పరిధిలో గల రామవరం గ్రామంలో బుధవారం ముక్కు శర్మ, ముక్కు రమేష్ పంతులు సారథ్యంలో శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్ర పైడ్రాజు ఎంపీటీసీ సభ్యులు గొలగాని కృష్ణ నిర్వహణలో కాకర్లపూడి సీతారామరాజు అగరపు గంగరాజు. వైస్ ప్రెసిడెంట్ అగరపు రమణ, గణిశెట్టి పరమేశ్వర రావు. అగరపు రమణ. జి.చిన్నారావు. గండరెడ్డి అప్పల నాయుడు. వార్డ్ మెంబెర్స్.గ్రామ పెద్దలు యువత పాల్గొని త్వరలోఈ మందిరాన్నిగ్రామ పెద్దలు మరియు ప్రజలు సహాయ సహకారాలతో పూర్తి చేస్తామని గ్రామ సర్పంచ్ యర్ర పైడిరాజు. ఎంపీటీసీ సభ్యులు గోలగాని కృష్ణ తెలిపారు.

# తవ్వేశారు..వదిలేసారు, మూసేశారు..!!!

**- ప్రాణ సంకటంగా మారిన బి.ఎన్.రోడ్డు లో డ్రైనేజీల గోతులు ....**
**అడగడుగునా పైరవీలే నాయకులు వస్తున్నారు చూస్తున్నారు పోతూ ఉన్నారు**



**చోడవరం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** ఫిబ్రవరి 24, చోడవరం మేజర్ పంచాయితీ, ప్రధాన బి.ఎన్.రోడ్డు లో పారిశుద్ధ్య నిర్వహణకు, డ్రైనేజీ కాలువలు నిర్మించేందుకు పంచాయతీ కార్యనిర్వాహణాధికారి కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనవరి 26 న పనులు మొదలెట్టి రత్నం రెస్టారెంట్ నుండి పాత బస్టాండ్ వరకు జె.సి.బి యంత్రాలుతో యుద్ధ ప్రాతి పదికన అహర్నిశలు కష్టపడి సైడ్ కాలువలకు గోతులు తవ్వించారు. గోతులు తవ్వి నెల రోజులు దాటుతున్నను, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టకపోవడంతో మెయిన్ రోడ్ లో విపరీతమైన దుర్వాసన, రాకపోకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. బి.ఎన్. రోడ్ లో లక్ష్మీపురం రోడ్డుకి ఎదురుగా గల మోదమాంబ బాలాజీ వైన్స్ దగ్గరలో గోతులు తవ్వకపోవడం వెనుక కారణాలు ఏమిటనే అనుమానాలు మొదలయ్యాయి. మెయిన్ రోడ్డులో మోదమాంబ బాలాజీ వైన్స్ ప్రాంతంలో డ్రైనేజీకి గోతులు తవ్వడానికి అధికారులు సాహసించలేకపోయారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గోతులను సగం సగం తవ్వి వదిలేయడం వలన మురికి నీరు, వ్యర్థాలు ప్రధాన రహదారి లోకి వచ్చేస్తూ రహదారులు డ్రైనేజీని తలపిస్తున్నాయి. రత్నం రెస్టారెంట్, సాయిరాం, సాయిరాం గ్రాండ్, సంజీవని ఆసుపత్రి నుండి వస్తున్న వ్యర్థాలు కారణంగా తరచు పారిశుద్ధ్య సమస్యతో ప్రభుత్వ కాలేజీ నుండి కాంప్లెక్స్ వరకు డ్రైనేజీలను తలపిస్తున్న రోడ్లు కాపాడేందుకు డ్రైనేజీల ఏర్పాటు అవసరమని ముందుగా మార్కింగ్ చేసిన ప్రకారం జె.సి.బి.తో రత్నం రెస్టారెంట్ నుండి తవ్వకాలు ప్రారంభించారు. ప్రధాన రహదారి మధ్యలో నుండి 37 అడుగులు దాటిన తర్వాత డ్రైనేజీ కాలువలు ఉన్నట్లు గుర్తించిన ప్రకారం డ్రైనేజీల పై దుకాణాలతో ఆక్రమించిన వారు ఆక్రమణలను తక్షణమే తొలగించాల్సింది గా దుకాణ యజమానులను ఆదేశించారు. అనంతరం రత్నం రెస్టారెంట్, పలు హోటల్స్, దుకాణాలు నుండి వస్తున్న వ్యర్థాలు పోయేందుకు డ్రైనేజీలు ఏర్పాటుతో అపారిశుద్ధ్య సమస్య తీరగలదని భావించి పనులు ప్రారంభించిన ఈ.ఓ. శ్రీనివాస్, మళ్లీ వాటి పై నేటికీ కన్నెత్తి చూడలేదని, మెయిన్ రోడ్డులో దుకాణాలు వారు ఆరోపిస్తున్నారు. మోదమాంబ బాలాజీ వైన్స్ దగ్గరలో గోతులు తీయక పోవడం పట్ల అధికారులు తీరు పలు అనుమానాలకు తావిస్తోంది.

ప్రధాన రహదారి లో పంచాయతీ అధికారులు డ్రైనేజీల కోసం సగం సగం తవ్వి వదిలేసిన గోతులను కొన్ని దుకాణాలు వారు ఇబ్బందులు దృష్ట్యా మూసేశారు పంచాయితీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మెయిన్ రోడ్ లో ప్రభుత్వ కాలేజీ నుండి పాత బస్టాండ్, ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు డ్రైనేజీ నిర్మించాలని, అపారిశుద్ధ్యం నుండి ప్రజారోగ్యాన్ని కాపాడాలని దుకాణ యజమానులు, స్థానికులు, బాటసారులు, ప్రజాసంఘాలు వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఏయూ కాన్వొకేషన్లో డా.పి. జయరంగారావుకు డాక్టరేట్ ప్రధానం పట్ల హర్షం




**విశాఖపట్నం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** బాబా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మధురవాడ శాఖలో పనిచేస్తున్న డా.పి.జయరంగారావుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన కాన్వొకేషన్లో రసాయన శాస్త్రంలో పీహెచ్ పట్టా ప్రదానం చేయడం పట్ల సంస్థ ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు. మెసోపోరస్ మెటీరియల్స్ సింథసిస్ మరియు క్యారెక్టరైజేషన్ అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనలు శాస్త్రీయ రంగానికి విలువైన సేవలను అందించాయని కాన్వోకేషన్లో వక్తలు కొనియాడారు. బాబా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్లో విద్యార్థులకు శాస్త్ర విజ్ఞానం అందిస్తూ అందరి మన్ననలూ అందుకుంటున్న ఆయనకు డాక్టరేట్ రావడం పట్ల సహచర సిబ్బంది, మిత్రులు, శ్రేయో భిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ చెరువు బకాయిలు చెప్పండి



**- న్యాయ స్థానాల ఆదేశాలను బేఖాతరు చేస్తున్న రెవెన్యూ, పంచాయతీ అధికారులు, అధికార పార్టీ పాలకులు**
**- ఖబ్జాలు, దురాక్రమణలను తక్షణమే తొలగించాలి**
**- సాగు, త్రాగు నీటి చెరువులు, అభివృద్ధికి చర్యలు చేపట్టండి**
**- పాత చెరువు లెక్కలు తేడాలు చెబుతున్న పాలకులు, అధికారులు ... తక్షణమే రీ సర్వే జరపాలి**
**- భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్**

**చోడవరం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా చోడవరం మేజర్ పంచాయితీ రె.సర్వే నెం.83లో సుమారు ఎ. 39.65 సెం.ల లో విస్తరించిన పాత చెరువు లెక్కలు తక్షణమే తేల్చాలని, ఖబ్జాలు, దురాక్రమణలు తొలగించి, సాగు తాగునీటి చెరువులను రక్షించాల్సిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం కార్మిక కర్షక నేత మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కూటమి జనసేన నాయకులు, రెవెన్యూ, పంచాయతీ అధికారుల అండ దండలతో భూ కబ్జాలు దురాక్రమణల్లో చోడవరం నియోజకవర్గం అభివృద్ధి చెందిందని తెలియజేశారు. పాత చెరువు కొలతల్లో తేడాలు చెబుతున్న స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు, అధికారులు ... తక్షణమే కబ్జాలు, దురాక్రమణలు తొలగించి, రీసర్వే జరిపి .... సాగు, త్రాగు నీటి వనరులు, అభివృద్ధిపై చర్యలు చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మేజర్ పంచాయతీలో అతి పెద్ద పారిశుద్ధ్య వనరు, ... దిగువ ఆయకట్టు భూములకు సాగునీరు, మత్స్యకారులకు జీవనోపాధిని అందిస్తున్న పాత చెరువును రక్షించాలని ....గతంలో విజయవాడ వలె వరద ప్రమాదాల్లో మునిగిపోయేట్లు చేయవద్దని ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ మీ భూమి వెబ్సైట్ లో వివరాలు ప్రకారం చెరువు – ఎ.38.88 సెం.లు, ఆర్టీసీ – ఎ.3.68 సెం.లు, ఆ పక్కన పభుత్వ భూమి మరియు దేవాదాయ శాఖ వారి భూములు ఉన్నాయి. పాత చెరువునే స్వయం భూ చెరువు గా పిలవబడే రెవెన్యూ సర్వే నెంబర్ 83, ఖాతా నెం. 20000506, ఎల్. పి. నెం. 604లో ఎ.38.8830 సెం. లు. చోడవరం చరిత్ర లో అతిపెద్ద పారిశుద్ధ్య వనరు గా ఉపయోగపడే పాత చెరువును గ్రావెల్ మట్టి తో కప్పివేయడం, దర్జాగా అధికార ప్రతిపక్ష నేతలు, రెవెన్యూ పంచాయతీ అధికారుల అండదండలతో కబ్జాలు చేస్తుండడంతో లోతట్టు ప్రాంతాలు, రహదారులు ... జలమయిం అవుతున్నాయని తెలిపారు. చెరువులు, కాలువలు, డ్రైనేజీలు ఆక్రమణలకు గురి కావడంతో రహదారులే చెరువులయ్యాయని తెలిపారు. పాత చెరువు కబ్జాల పై గతంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఉన్నత న్యాయస్థానం (హై కోర్టు) ను ఆశ్రయించగా, డబ్ల్యూ.పి. 9882/24, ఇచ్చిన ఆర్డర్ ప్రకారం సంబదిత రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్ అధికారులు కబ్జాకు గురైన పాత చెరువు లో గ్రావెల్ మట్టిని తొలగించి, చెరువును కాపాడాలని ఆర్డర్ ఇవ్వగా, నేటికీ అధికారులు . ... కనీసం గ్రావెల్ మట్టిని కూడా తొలగించకపోవడం, .... ప్రభుత్వ, న్యాయస్థానాల ఆదేశాలను రెవెన్యూ అధికారులు పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలియజేశారు. చోడవరం లోతట్టు ప్రాంతాలు అన్నీ జలమయం అయ్యాయి అని తెలిపారు. అధికార కూటమి, ప్రతిపక్ష నాయకులు బడబాబులు చేతుల్లో కబ్జాలకు గురైన పాత చెరువు ... లెక్కలు కొలతల పై రీ సర్వే జరపాలని, సాగు, త్రాగు నీటి వనరులు, ... అభివృద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పాత చెరువు కొలతల్లో తేడాలు చేస్తున్న ... పాలకుల మోసాలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# యువకుడు అనుమానాస్పద మృతి

**- అరకు పోలీసుల అదుపులో ముగ్గురు మైనర్లు**



**అరకులోయ , మార్చి 25 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలంలో అనుమానాస్పద మృతి ఘటన కలకలం రేపింది.మండల కేంద్రానికి సమీపంలోని చిన్నలబుడూ గ్రామపంచాయితీ పరిధిలోని హట్టగూడ గ్రామం దగ్గర ఉన్న రూపా రిసార్ట్స్‌లో యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబాల సభ్యులు వివరాల ప్రకారం,విజయనగరం జిల్లా తెర్లాం మండలం జన్నీవలస గ్రామానికి చెందిన నాగర్ల సురేష్ (సుమారు 30) మంగళవారం ఉదయం రిసార్ట్స్‌లో గది అద్దెకు తీసుకున్నాడు. అయితే అదే రోజు రాత్రి సుమారు 9 గంటల సమయంలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న హట్టగూడ గ్రామస్థులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. స్థానికుల ఆరోపణల మేరకు, ముగ్గురు మైనర్ బాలురు మద్యం, గంజాయి సేవించి మత్తులో సురేష్‌ను హత్య చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అరకులోయ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించి ముగ్గురు మైనర్ బాలురను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెలుగు లోకి వచ్చే అవకాశముందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా గిరిజనులు తీవ్ర ఆందోళనకు దారితీసింది.

# ఆక్రమణలో అటవీ శాఖ భూమి.!!?

**- అయినా స్పందించని అధికారులు.!**
**- స్థలమే ఉన్నట్టు తెలియదంటున్న అటవీ శాఖ.!**



**అనకాపల్లి /చీడికాడ , మార్చి 25 ( మనం న్యూస్ ) :** ఆక్రమణకు కాదేది కనర్హం అన్న చందంగా సుమారు అరకోటి విలువైన అటవీ శాఖ భూమిని దర్జాగా ఆక్రమిస్తున్న సంబంధిత అధికారులు స్పందించక పోవడంలో ఆంతర్యం అంత చిక్కడం లేదు. చిత్రం ఏమిటంటే అటవీ శాఖకు అక్కడ భూమి ఉన్నట్లు తెలియదని కొంతమంది సిబ్బంది చెబుతున్నారు అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోనాం పంచాయతీ కేంద్రంలోనీ సర్వేనెంబర్ 151/7లో సుమారు 8 సెంట్లు స్థలం ప్రధాన రహదారి పక్కనే కలదు. ప్రస్తుత మార్కెట్ విలువను బట్టి సుమారు అరకోటి రూపాయలు విలువగల ఈ భూమిని కొంతమంది దర్జాగా ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఈ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకొని తమ ఇష్టానుసారం వాడుకుంటున్నారనీ పలువురు తెలిపారు. పూర్వం ఈ స్థలంలో అటవీ శాఖ అడ్డా ఆకుల నిల్వ చేయడం, వెదురు నరికించి తీసుకొచ్చి స్టాక్ పెట్టించడం, అటవీ శాఖ పట్టుకున్న కలప నిలువ ఉంచడం వంటి వాటికి ఉపయోగించేవారు. క్రమేపి చోడవరంలో డిపో ఏర్పాటు చేసిన అనంతరం ఈ స్థలాన్ని పట్టించుకోవడం మానేసారని పలువురు తెలిపారు. ప్రభుత్వ రికార్డుల్లో అటవీ శాఖ భూమిగా నవోదయ ఉన్నప్పటికీ అటవీ శాఖకు ఆ భూమి ఉన్నట్లు తెలియకపోవడంతో వారి పట్టించుకోవడంలేదని తెలుస్తోంది. దీనితో గ్రామస్తులు ఆ స్థలాన్ని తమ ఇష్టానుసారం ఉపయోగించుకోవడమే కాకుండా ఇటీవల ఆ స్థలంలో దుకాణాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేసి దుకాణాలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల ఆ స్థలంలో లెవెల్ చేసి దుకాణాన్ని సైతం ఏర్పాటు చేశారు. అయినప్పటికీ సంబంధిత అటవీశాఖ సిబ్బంది గానీ అధికారులు కానీ పట్టించుకోకపోవడంలో ఆంతర్యం అంత చిక్కడం లేదు. అటవీ శాఖకు చెందిన స్థలాన్ని పరిరక్షించాల్సింది పోయి ఆక్రమణకు గురి అవుతున్న స్పందించకపోవడంలో పలు అనుమానాలు తావిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణంలో తొలగించే స్థలాన్ని స్వాధీన పరచుకోవాలని ఈ ప్రాంతీయులు పలువురు కోరుతున్నారు.

# రాష్ట్ర ఏస్టీ కమిషన్ చైర్మన్ కి ఆట వినతి పత్రం



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** ఈ గౌరవ రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి ని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ తరుపున కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. G.O నం 3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత. ఉద్యోగ నియామక చట్టం చేయాలని 1/70 ని ఆదివాసీ ప్రాంతాల్లో పటిష్టంగా అమలు చేసేలా చేస్తూ పరిరక్షణ చేయాలని ఐటిడిఎ లో ప్రత్యేక ఋజ తీయాలని, షెడ్యూల్ ప్రాంతంలో మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో 30 మంది మంది విద్యార్థులుకు ఒక PSHM, ముగ్గురు టీచర్స్ ఉండేలా చేయాలని.. వినతి పత్రం ద్వారా విన్నవించడం జరిగింది. రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ గారు సానుకూలంగా స్పందించారు..చాలా చక్కగా మన సమస్యలు విన్నారు.దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను ఖచ్చితంగా నా ప్రయత్నం చేస్తాను అని తన మాటగా చెప్పారు.

# కృష్ణ నాయుడుపేట కాలువ పై బ్రిడ్జ్ ప్రారంభోత్సవం..కష్టాలు విముక్తి



**దేవరాపల్లి , మార్చి 25 ( మనం న్యూస్ ) :** దేవరాపల్లి నుండి కొత్తవలస రోడ్డు మార్గం మధ్యలో కృష్ణా రాయుడు పేట దగ్గర బ్రిడ్జిని మాడుగుల నియోజవర్గం శాననసభనభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మరియు ఎస్ కోట నియోజకవర్గం శాసనసభ్యులు కోళ్ళ లలిత కుమారి కలిసి ప్రారంభించడం జరిగింది అలాగే ఈ సందర్భంగా ఎస్ కోట నియోజకవర్గం శాసనసభ సభ్యులు కోళ్ల లలిత కుమారి జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా కేక్ కటింగ్ చేయిస్తూ శుభకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్ దేవరాపల్లి ఎక్స్ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ రిజర్వాయర్ చైర్మన్ పోతల పాత్రునాయుడు, దేవరాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, కె. కోటపాడు మండల అధ్యక్షులు రంగలి మహేష్, ఎస్.కోట నియోజకవర్గ నాయకులు మరియు రెండు నియోజకవర్గ చీణూ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, ,

# సీత రాముల కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



**ఆనందపురం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** భక్తి, భవ్యత, సంప్రదాయాల సమన్వయంతో శ్రీ సీతారాముల వారి 19వ వార్షిక కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త యేచూరి లక్ష్మీనారాయణ ప్రకటించారు. ఈ మహోత్సవాలు గ్రామస్థులు, భక్తజనులు, దాతృసహకారంతో ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుతూ అత్యంత వైభవోపేతంగా సాగనున్నాయని తెలిపారు. అతను అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మొదటి రోజు ఉదయం పుణ్యకాలంలో ధ్వజారోహణంతో కార్యక్రమాలు ప్రారంభమై, విశిష్ట వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవానికి శ్రీకారం చుడతారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేపడతారు. ఈ సందర్భంగా భక్తుల హృదయాల్లో ఆధ్యాత్మిక పరవశం నింపేలా ప్రత్యేక పూజావిధానాలు, హోమకార్యాలు నిర్వహించబడనున్నాయి. రెండవ రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గానాలు, హరికథా పారాయణాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక తరంగాలతో నిండిపోతుంది. భక్తులు పెద్దఎత్తున పాల్గొని దేవుని కృపాకటాక్షాలను పొందేందుకు ఆసక్తి వ్యక్తం చేస్తున్నారు. మూడవ రోజు ప్రధాన ఆకర్షణగా శ్రీ సీతారాముల వారి దివ్య కళ్యాణ మహోత్సవం విశేష వైభవంతో నిర్వహించబడుతుంది. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగే ఈ కళ్యాణోత్సవం దర్శించేందుకు పరిసర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశముందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహా ప్రసాద వితరణతో పాటు భక్తులకు సత్కార కార్యక్రమాలు కూడా చేపట్టనున్నారు. మహోత్సవాల నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు కలగకుండా విశేష ఏర్పాట్లు చేసినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. నీటి సదుపాయం, విద్యుత్ ఏర్పాట్లు, భద్రతా చర్యలు, వాహన పార్కింగ్ వంటి అన్ని అంశాల్లో సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.భక్తజనులు అధిక సంఖ్యలో హాజరై ఈ పుణ్యకార్యాన్ని విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ మహోత్సవాలు గ్రామీణ ఆధ్యాత్మిక సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

## ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు...?



**రంపచోడవరం , మార్చి 25 ( మనం న్యూస్ ) :** పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలోని కొన్ని ప్రధాన రహదారుల పరిస్థితి దారుణంగా ఉన్నాయి.. ఇందుకూరుపేట నుండి గోపాలపురం వెళ్లే ప్రధాన రోడ్డుమార్గం వాహనదారులకు నరకంలా మారింది. ఏజెన్సీ కి సరిహద్దు సమీపంలో ఉన్న రోడ్డు ఈ పరిస్థితిలో ఉన్నదంటే ప్రజాప్రతినిధుల,అధికారుల నిర్లక్ష్యం ఏ విధంగా ఉందో చూడవచ్చు. సంవత్సరాలు కావస్తున్న ఇ రోడ్డును నాయకులు అధికారులు ఎవ్వరు పట్టించుకున్న పాపాన పోలేదు. అధికారుల నాయకుల నిర్లక్ష్య వైఖరికి గ్రామ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పాలకులు మారుతున్నా.. తమ తలరాతలు మాత్రం మారడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని ఇందుకూరుపేట నుండి గోపాలపురం వెళ్లే రహదారి పరిస్థితి వర్ణణా తీతంగా మారింది. గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు ఈ రోడ్డు పూర్తిగా చిత్తడిగా మారి ప్రయాణికులకు నరకాన్ని చూపుతోంది. ఏజెన్సీ ప్రాంతాన్ని మైదాన ప్రాంతంతో కలిపే ఈ ప్రధాన రహదారి గుండా ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కేవలం 2.5 కిలోమీటర్ల మేర ఉన్న ఈ చిన్నపాటి రోడ్డును పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ప్రస్తుతం దాల్వా వరి కోతలు ప్రారంభమైన సమయం. వ్యవసాయ పనులకు, ధాన్యం రవాణాకు రైతులకు ఈ రోడ్డే అత్యంత కీలకం. ఇలాంటి సమయంలో రోడ్డు బురదమయంగా మారడంతో రైతులు, వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత 20 సంవత్సరాలుగా ఈ రహదారికి మోక్షం ఎప్పుడు కలుగుతుందా అని ఈ ప్రాంత ప్రజలు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.ఎన్నికల ముందు ఓట్ల కోసం వచ్చే నాయకులు.. రోడ్డు వేస్తామని ఎన్నో మాయమాటలు చెప్పి ఆకర్షిస్తున్నారని, గెలిచిన తర్వాత కనీసం ఆ రోడ్డు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు మండిపడుతున్నారు. కాగా, గతంలో ఈ రహదారి మరీ అధ్వానంగా ఉన్న సమయంలో విశ్వ హిందూ ధర్మ రక్షణ రామసేన అధ్యక్షుడు, స్థానిక బిజెపి నాయకులు కంబల శ్రీనివాసరావు తన సొంత నిధులు రూ. 50,000 వెచ్చించి రోడ్డుపై గ్రావెల్ తోలించి చదును చేయించారు.

## మిగిలిన కాకర్స్ నిలువ ఉంచితే చర్యలు



**గోపాలపట్నం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** గత దీపావళి సందర్భంగా ఫైర్ క్రకర్స్ లైసెన్స్ తీసుకొని షాపులు పెట్టుకున్నారో అమ్మగా మిగిలిపోయిన క్రాకర్స్ ను చట్ట వ్యతిరేకంగా ఇంట్లో గానీ, షాపులో గాని, వేరేచోట గాని నిలువ వుంచడం చట్టరీత్యా నేరం అని షాపు ఓనర్లుకు సమావేశం పెట్టి గోపాలపట్నం పోలీసులు హెచ్చరించారు.అయినప్పటికీ కొంతమందిలో మార్పు రాకపోగా చట్ట వ్యతిరేకంగా మానవ ప్రాణాలకు హాని కలిగించే విధంగా ఇంట్లో దీపావళికి అమ్మగా మిగిలిన క్రాకర్స్ ను దాచుకోవడం జరుగుతుందనీ గ్రహించిన పోలీసులు బుధవారం గోపాలపట్నం సీఐ, ఎస్సై రామారావు సిబ్బంది, మహిళా పోలీసుల సహాయంతో సదరు షాపు ఓనర్ల ఇళ్లను పరిశీలించగా మారిశెట్టి మురళీ భాస్కరరావు వద్ద సుమారు 84,000/- రూపాయలు విలువ కలిగినటువంటి క్రాకర్స్, ప్రసాద్ రెడ్డి వద్ద సుమారు 3000 రూపాయలు విలువ కలిగినటువంటి క్రాకర్స్ బాక్సులు లభించేయన్నారు. ఇద్దరు వ్యక్తులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందనీ. అనుమతులు లేకుండా ఫైర్ క్రాకర్స్ తయారు చేయడం గాని, నిలవ వుంచడం కానీ, ఉపయోగించడం గాని చేసినట్లయితే చట్టపరంగా వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ గోపాలపట్నం స్టేషన్ ఎస్ హెచ్ ఓ హెచ్చరించారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

**అచ్యుతాపురం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** మండలంలో గురువారం పలు ప్రాంతాలోల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు అనకాపల్లి జిల్లా ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్స్ ఈఈ కె. రాజశేఖర్, అచ్యుతాపురం ఏఈ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అచ్యుతాపురం సబ్ స్టేషన్ పరిధిలో గల అచ్యుతాపురం రోడ్డు, చాకలపేట, మోసయ్యపేట, చోడపల్లి, రామన్నపాలెం, కొత్తూరు మోసయ్యపేట, భోగాపురం రోడ్డు ,ఎస్ టి బి ఎల్ కాలనీ, పూడిమడక రోడ్డు, ఎలమంచిలి రోడ్డు మోసయ్యపేట, అనకాపల్లి రోడ్, రామాలయం ఏరియా ఎస్ఎస్06, గొల్లలపాలెం ఎస్ఎస్07, మడుతూరు జంక్షన్, వెదురువాడ, మార్టూరు, దిబ్బపాలెం, జీ ధర్మవరం, ఎం ధర్మవరం, ఎల్ ధర్మవరం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ముంచంగిపుట్టులో నేడు బస్ షెల్టర్ ప్రారంభోత్సవం

- గ్రామపంచాయతీ సర్పంచులకు సన్మానం



**ముంచంగి పుట్టు , మార్చి 25 ( మనం న్యూస్ ):** ముంచంగిపుట్టులో జిల్లా పరిషత్తు నిధులతో నిర్మించిన బస్సు షెల్టర్ ను జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఈనెల 26.న అనగా గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు ముంచంగిపుట్టు మండల గ్రామ పంచాయతీ సర్పంచులు అందరికీ జిల్లా పరిషత్తు చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర దాసరి పుట్టులో ఉన్న తన క్యాంపు కార్యాలయంలోని సత్కరించనున్నారు. సర్పంచులుగా తమ గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషించి, గ్రామ ప్రజల అభ్యున్నతికి కృషి చేసినందుకుగాను మండలంలో ఉన్న సర్పంచులు అందరినీ సత్కరించనున్నారు.

## పర్యటన, పరిశీలన సరే... ప్రయోజనం ఉంటుందా?

- ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన పై గిరిజన సంక్షేమ సంఘం...సందేహం

**పార్వతీపురం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** పార్వతీపురం మన్యం జిల్లా లో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన ,పరిశీలన ఓకే మంచిదే.అయితే గిరిజనులకు ఏ మాత్రం ప్రయోజనం, ఉంటుంది గిరిజన సమస్య లు ఏమైనా పరిష్కారం లభిస్తుందా ? అని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాడంగి సాయిబాబు, పాలక రంజిత్ కుమార్ లు ప్రశ్నించారు.ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన జీవో నెంబర్ 3 పునరుద్ధరణ జరగలేదు.అది జరగకుండా డి ఎస్సీ నిర్వహించారు .దీంతో షెడ్యూల్డ్ ఏరియా గిరిజన నిరుద్యోగ యువతకు తీవ్రమైన అన్యాయం జరిగింది. అంటే ముఖ్యమంత్రి హామీ నేటికీ



అమలు జరగలేదు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎమ్ నియామకం ఫైల్ పై మొదటి సంతకం చేసామని ప్రకటన చేశారు.నేటికీ అమలు కాలేదు.కనీసం మృతి చెందిన గిరిజన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం కూడా ఇవ్వడం లేదు.అలాగే స్వయంగా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం షెడ్యూల్డ్ గ్రామాల లిస్ట్ వెబ్ సైట్ లో పెట్టమని గిరిజన సంక్షేమ శాఖ కు ఆదేశాలు జారీ చేసింది.ఐనా నేటికీ వెబ్ సైట్ లో లిస్ట్ పెట్టలేదు.ఇక జిల్లా లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేటికీ పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏ లకు రెగ్యులర్ పీఓ లను నియమించలేదు. ఐటీడీఏ పాలక వర్గం సమావేశాలు పెట్టడం లేదు.పైగా పార్వతీపురం ఐటిడిఎ నిధులు గిరిజన సంక్షేమం కోసం కాకుండా ఇతరత్రా పనులకు ఖర్చు చేస్తున్నారు.డోలీ మోతలు ఆగడం లేదు.అన్యాయం గా రాజకీయ కక్ష తో సాలూరు మండలం ఖరాసువలస కేజీబీవీ ప్రిన్సిపాల్ ఒక పీటీజీ గిరిజన తెగకు చెందిన గిరిజన యువతి ని ఏడు నెలలుగా సస్పెన్షన్ లో ఉంచారన్నారు.గిరిజన గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కూలీల నుండి వారానికి ఒకసారి ఉపాధి కూలీల బిల్లులు కోసం డబ్బులు వసూళ్లు ఆరోపణలు ఉన్న డ్వామా పీడీ పై చర్యలు తీసుకోవడం లేదు.ఐటీడీఏ లో ఐటీడీఏ పోస్ట్ మంజూరు,పని లేని వారికి జీతాలు, ఉద్యోగం,నిత్యం గిరిజన గర్భిణీ స్త్రీలకు సేవలు అందిస్తున్న వారికి ఉద్యోగాలు లేవంటారు. జీతాలు రావంటారు.నిరుద్యోగ సమస్యతో అల్లాడుతున్న గిరిజన యువతను ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్న ఉదంతాలు జరుగుతున్నాయని. ఇటువంటి అనేక సమస్యలతో ఉన్న గిరిజనులకు ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన వల్ల ఏమైనా పరిష్కారం లభిస్తుందా అని రంజిత్ కుమార్, సాయిబాబు సందేహం వ్యక్తం చేశారు.





# అయ్యో అయ్యన్న...ఏందన్నా ఇది..!?

## ప్రారంభోత్సవాలేనా.... ప్రజా సమస్యలు పట్టించుకోరా....!?

## ఎంతో ఆశతో ఎదురు చూసాం...!

## నిరాశ మిగిల్చారు....!?

## రాజు గారి మంత్రం... మీడియాకు దూరం...!?

**అనకాపల్లి/చోడవరం, మార్చి 25 ( మనం న్యూస్ ):** అయ్యో అయ్యన్న.. ఏందన్నా ఇది... ప్రారంభోత్సవాలేనా. ప్రజా సమస్యల పట్టించుకోరా అంటూ చోడవరం పరిసర ప్రాంత ప్రజలు చర్చల్లో మునిగిపోయిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గంలో రహదారులు, అద్వాన స్థితిలో ఉండగా, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ ప్రస్తుతం మూతబడి ఉంది, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు షుగర్ ఫ్యాక్టరీని ఆధునికరిస్తామని, అభివృద్ధి పరుస్తామని, నియోజకవర్గంలో రహదారులు అభివృద్ధి పరుస్తామని హామీల వర్షం కురిపించారు. తీరా అందలం ఎక్కారు. అనంతరం ఈ ప్రాంతంపై కూటమి నేతలు సీత కన్ను వేశారు అనడానికి నిదర్శనాలు ఎన్నో. ప్రస్తుతం షుగర్ ఫ్యాక్టరీ మూత పడిపోయింది. ఇక రహదారుల పరిస్థితి అంటే అడగక్కర్లేదు. ఈ సమస్యను ఎవరి వద్ద ప్రస్తావించాలో తెలియక ఈ ప్రాంతీయులు మీడియా ప్రతినిధుల వద్ద తమ గోడును అనేకమార్లు వెళ్ళబుచుకున్నారు. ఈ సమస్యను మీడియాలో ప్రచురితం చేసినప్పటికీ సరైన ఫలితం కనిపించలేదు. అయితే ఇదే తరుణంలో అనకాపల్లి జిల్లా చోడవరం కేంద్రంలో నాయుడు జువెలర్స్ నూతనంగా ఏర్పాటు చేయడం ఆ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేలతో పాటుఅసెంబ్లీ స్పీకర్ (సభాపతి) చింతకాయల అయ్యన్నపాత్రుడు సైతం హాజరవుతున్నట్లు ప్రచారం జరిగింది. ఎన్నాళ్ళకెన్నాళ్లకెన్నాళ్లకు... అయ్యన్న వస్తున్నాడు మా ముందుకు... మా వేదనలు సమస్యలు ఆయన ముందు పెడితే పరిష్కారం అవుతాయని ఈ ప్రాంతీయులు ఆశించి తమ వేదనను మీడియా ప్రతినిధుల ద్వారా అయ్యన్న ఎదుట ఉంచేందుకు ప్రయత్నాలు చేశారు. అయితే ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే రాజు గారి చెవికి చేరింది. అయ్యన్నతో మీడియా సమావేశం ఏర్పాటు చేస్తే ఈ సమస్యలు బట్టబయలు అవుతాయని భావించి రాజుగారు మంత్రం వేశారు. అంతే అయ్యన్న మీడియాకు దూరంగా ఉండి ప్రారంభోత్సవం చేసి చల్లగా జారుకుని వెళ్లిపోయారు. దీంతోచోడవరం మాడుగుల నియోజవర్గాల సమస్యలు చెప్పుకోవడానికి నాలుగు మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలకు సైతం అయ్యన్న అవకాశం లభించలేదు. వారికి దూరంగా ఉన్నారు? షుగర్ ఫ్యాక్టరీ, తాగునీటి సమస్య, రోడ్ల సమస్యల్ని అయ్యన్నపాత్రుడు దృష్టికిక తీసుకువెళ్లాలని భావించిన కార్యకర్తలు అయ్యన్న అవకాశం ఇవ్వకపోవడంతో. 1953లో విడుదలైన ప్రసిద్ధ తెలుగు చిత్రం 'దేవదాసు' లో సముద్రాల రాఘవాచార్య రాసిన విషాదకరమైన పాట.అంతా భ్రాంతియేనా... జీవితాన వెలుగింతేనా...ఆశా నిరాశేనా... మిగిలేది చింతేనా... ? అంటూ పాడుకుంటూ కార్యకర్తలు నిరాశగా వెనుతిరిగారు. స్పీకర్ ఈ ప్రాంతంలోకి వస్తున్నారు ప్రజా సమస్యలు తెలుసుకుంటారు తక్షణమే పరిష్కారం అవుతాయి అని భావించిన ఈ ప్రాంత ప్రజలకు ప్రజాప్రతినిధులు ప్రారంభోత్సవాలకే తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోవడానికి సిద్ధ సూపర్ అనడానికి నిదర్శనంగా ఈ సంఘటన నిలిచిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

# సిలిండర్ బుకింగ్‌పై కఠిన నిబంధనలు...!!




## వినియోగదారులకు కొత్త సవాళ్లు

**ఆనందపురం, మార్చి 25 ( మనం న్యూస్ ):** దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులపై ఆయిల్ కంపెనీలు కొత్త నిబంధనలను అమలు చేయడం ప్రారంభించాయి. సిలిండర్ సరఫరా వ్యవస్థను క్రమబద్ధీకరించడం, దుర్వినియోగాన్ని అరికట్టడం లక్ష్యంగా ఈ మార్పులు తీసుకువచ్చినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయాలు సామాన్య ప్రజలపై భారంగా మారే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొత్తగా అమల్లోకి వచ్చిన నిబంధనల ప్రకారం డబుల్ సిలిండర్ కలిగిన వినియోగదారులు 35 రోజుల గడువు పూర్తైన తర్వాత మాత్రమే రీఫిల్ బుకింగ్ చేసుకోవాలి. ఇక ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన కింద గ్యాస్ కనెక్షన్ పొందిన లబ్ధిదారులకు మరింత కఠిన నిబంధనలు విధించారు. వారు 45 రోజుల తర్వాతే కొత్త సిలిండర్ బుకింగ్‌కు అనుమతి ఉంటుంది.అదే సమయంలో సింగిల్ సిలిండర్ వినియోగదారులకు కొంత సడలింపు ఇచ్చారు. వారు 25 రోజుల తర్వాతే సిలిండర్ బుక్ చేసుకునే అవకాశం ఉంటుంది. గడువు తేదీకి ముందే బుకింగ్ చేసేందుకు ప్రయత్నిస్తే, ఆ బుకింగ్ స్వయంచాలకంగా రద్దు అవుతుంది.ఈ మార్పులు ముఖ్యంగా మధ్యతరగతి, గ్రామీణ ప్రాంతాల ప్రజలపై ప్రభావం చూపే అవకాశముంది. ఇంతకుముందు అవసరాన్ని బట్టి ముందుగానే బుకింగ్ చేసుకునే సౌలభ్యం ఉండగా, ఇప్పుడు నిర్దిష్ట గడువు వరకు వేచి చూడాల్సి రావడంతో ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఏర్పడింది.వినియోగదారులు గ్యాస్ వినియోగాన్ని జాగ్రత్తగా ప్రణాళిక చేసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రత్యేకించి ఉజ్వల పథకం లబ్ధిదారులు ఎక్కువ కాలం గడువు కారణంగా ఇంధన కొరతను ఎదుర్కొనే అవకాశముందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఇక ఈ నిర్ణయంపై వినియోగదారుల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. కొందరు సరఫరా వ్యవస్థ మెరుగుపడుతుందని భావిస్తుండగా, మరికొందరు ఇది సామాన్య ప్రజలపై అదనపు భారం మోపే చర్యగా విమర్శిస్తున్నారు.

# ఇంధన కొరత పై అపోహలు..!

## - ప్రజల్లో ఆందోళన ,-ప్రభుత్వ స్పష్టీకరణ అవసరం




**ఆనందపురం, మార్చి 25 ( మనం న్యూస్ ):** ఇటీవలి రోజుల్లో డీజిల్, పెట్రోల్, సిఎన్జి గ్యాస్ సరఫరాపై అనిశ్చితి నెలకొన్నట్లు వివిధ ప్రాంతాల్లో వినిపిస్తున్న వార్తలు ప్రజల్లో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. కొన్ని ఇంధన బంకుల్లో తాత్కాలికంగా ఇంధనం అందుబాటులో లేకపోవడం, సరఫరాలో అంతరాయం ఏర్పడిందనే భావనకు దారితీస్తోంది. అయితే, ఈ పరిణామం వాస్తవిక కొరతకు సంకేతమా? లేక తాత్కాలిక నిర్వహణ లోపమా? అన్నదానిపై స్పష్టత లేకపోవడం పరిస్థితిని మరింత గందరగోళానికి గురిచేస్తోంది.ప్రజల వాదనల ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో ఇంధన బంకుల్లో డీజిల్, పెట్రోల్ నిల్వలు లేవని, సిఎన్జి గ్యాస్ సరఫరా కూడా అంతరాయంగా మారిందని సమాచారం వెలువడుతోంది. దీనివల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటూ, పొడవాటి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ముఖ్యంగా రవాణా రంగం, వ్యవసాయ కార్యకలాపాలు, చిన్న వ్యాపారాలు ఈ పరిస్థితితో తీవ్ర ప్రభావం ఎదుర్కొనే అవకాశముంది .నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇలాంటి అపోహలు సాధారణంగా సరఫరా వ్యవస్థలో తాత్కాలిక ఆటంకాలు, రవాణా ఆలస్యాలు లేదా డిపో స్థాయిలో నిర్వహణ సమస్యల వలన ఉద్భవించే అవకాశముంది. కొన్నిసార్లు ప్రజల్లో ఏర్పడే భయాందోళనల కారణంగా అధికంగా ఇంధనం నిల్వ చేసుకోవాలనే ధోరణి పెరగడం వల్ల కూడా కృత్రిమ కొరత భావన నెలకొంటుంది.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మరియు సంబంధిత చమురు సంస్థలు తక్షణమే స్పష్టమైన ప్రకటన విడుదల చేసి వాస్తవ పరిస్థితిని వెల్లడించడం అత్యవసరం. సరఫరా వ్యవస్థ నిరంతరాయంగా కొనసాగుతుందా? నిల్వలు సమృద్ధిగా ఉన్నాయా? లేదా ఏదైనా సాంకేతిక, పరిపాలనా కారణాల వల్ల తాత్కాలిక అంతరాయం ఏర్పడిందా? అనే విషయాలపై ప్రజలకు సమగ్ర సమాచారం అందించడం ద్వారా అపోహలను నివారించవచ్చు.ఇక మరోవైపు, సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారాలు పరిస్థితిని మరింత విషమంగా మార్చుతున్నాయి. ధృవీకరించని సమాచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళన చెందకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉంది. బాధ్యతాయుతంగా వ్యవహరించడం, అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించడం సమయోచిత నిర్ణయం అవుతుంది.భవిష్యత్తులో ఇలాంటి అనిశ్చిత పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు సరఫరా వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించడం, నిల్వల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచడం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన యంత్రాంగాన్ని బలోపేతం చేయడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.మొత్తంగా, ప్రస్తుత పరిస్థితి వాస్తవిక కొరతకు దారితీసే సూచనల కంటే అపోహల ప్రభావం ఎక్కువగా ఉన్నదని భావిస్తున్నప్పటికీ, ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పడం అత్యవసరమని ప్రజాభిప్రాయం వ్యక్తమవుతోంది.

# అరకు నియోజకవర్గనికి అభివృద్ధి నిధులు కేటాయించండి



- మంత్రి లోకేష్ ను విజ్ఞప్తి చేసిన ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర

**అరకులోయ , మార్చి 25 ( మనం న్యూస్ ) :** అరకు నియోజకవర్గనికి అభివృద్ధికి నిధులు కేటాయించి వైద్య, వ్యవసాయ, పర్యాటక అభివృద్ధికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ మానవ వనరులు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ను ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ . సియ్యారి దొన్ను దొర విజ్ఞప్తి చేశారు. అమరావతిలో ఆయనను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలపై విన్నవించారు. పెదబయలులో 50 పడకలకు అప్ గ్రేడ్ చేయాలని కోరారు. గిరిజన ప్రాంతంలో రక్తహీనత సమస్య చాలా అధికంగా ఉందని . గిరిజన ప్రాంతంలో 1. 70 లక్షల మంది సికిల్ సెల్ అనామియాతో బాధపడుతున్నారని ప్రభుత్వమే నివేదిక ఇచ్చిందని వారికి నిరంతరం రక్తమార్పిడి జరగాల్సిన అవసరం ఉందని వారికోసం ప్రత్యేకంగా శాశ్వత ప్రాతిపదికన బ్లడ్ బ్యాంక్ నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. కమలతోట – రాయపూర్ జాతీయ రహదారి అనుసంధానంగా కనెక్టివిటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని విన్నవించారు. అనంతగిరి గుమ్మకోట నుంచి లోతేరు వరకు, సుంకరిమెట్ట నుంచి గన్నెల బంగ్లా వలస మాడగడ సన్రైజ్ వ్యూ పాయింట్ మీదుగా చాపరాయి వరకు రహదారి నిర్మాణం చేపడితే పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతానికి మేలు చేసిన వాళ్ళు అవుతారని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో అద్భుత ప్రాంతాలు పర్యాటకానికి దూరంగా ఉన్నాయని వాటికి ప్రభుత్వం నిధులు వెచ్చించి ప్రచారంలోకి తీసుకొస్తే మరింత ఆదరణ పొందే అవకాశం ఉంటుందని లోకేష్ కు వివరించారు. అరకు కొత్తవలసలో ట్రైబల్ హాట్ ఏర్పాటు చేయాలని. అద్భుత అందాలకు వేదికైన ముంచంగిపుట్టు సుజన కోట ద్వీపం ను అభివృద్ధి చేసి ప్రచారంలో తీసుకొస్తే ఉపాధి లభిస్తుందన్నారు. బంగారు గరువుగా పేరుగాంచిన హుకుంపేట మండలం దుర్గం ఉప్పచెట్లకు పర్యాటకులు తాకిడి ఎక్కువగా ఉంటుందని, కనీస వసతులు లేక పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వసతులు కల్పన కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్లో అరకులో ట్రెక్కింగ్ కు నిధులు కేటాయించిన నేపథ్యంలో అరకు – తోటవలస హై హిల్ వ్యూ పాయింట్ ను ట్రెక్కింగ్ అవకాశాలు కల్పించి అభివృద్ధి చేయాలని విన్నవించారు. అరకు సేంద్రియ పంటలకు నిలయమని రైతుల పండించే పంటలను నిలవ చేసుకునేందుకు శీతల గిడ్డంగులు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజాదర్బార్లో అనేకమంది శీతల గిడ్డల నిర్మాణానికి విన్నవిస్తున్నారని ప్రభుత్వం కోల్డ్ స్టోరేజ్ సెంటర్ నిర్మాణానికి చొరవ చూపాలని,అరకులో ఏపీఎస్ఆర్టీసీ డిపోను మంజూరు చేయాలని విన్నవించారు. గిరిజన ప్రాంతంలో రైతులు పూర్తిగా వ్యవసాయ ఆధార వ్యవసాయం చేస్తున్నారని అరకులో మినీ రిజర్వాయర్ల నిర్మాణం జరిగితే మూడు పంటలు పండించుకునేందుకు అవకాశం ఉంటుందని లోకేష్ కు వివరించారు. రణజిల్లేడు రిజర్వాయర్ నిర్మిస్తే వ్యవసాయానికి మరోపక్క అరకు పట్టణ వాసుల తాగునీటి అవసరాలకు ఉపయోగపడతాయని చెప్పారు., దుంబ్రిగూడలో మరో మినీ రిజర్వాయర్ నిర్మించాలని ఆయన ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## చెట్టుపల్లిలో శ్రీరామనవమి వేడుక ఏర్పాట్లు ప్రారంభం



**నర్సీపట్నం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో బుధవారం ఘనంగా ముహూర్తానికి శ్రీరాముని పెళ్లి రాట వేయడం జరిగిందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ క్రమాన్ని ఉద్దేశించి గ్రామ పెద్దలు మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా చెట్టుపల్లి గ్రామంలో నవ దంపతులు చేతుల మీదుగా ప్రతి సంవత్సరం పూజా కార్యక్రమాలు శ్రీరాముని కల్యాణోత్సవం తదుపరి శ్రీరామనవమి రోజు మహా అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుందని అదే రోజు సాయంత్రం శ్రీరామ ఉత్సవమూర్తులను పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని ఈ బృహత్తర కార్యక్రమానికి చెట్టుపల్లి రామాలయం యూత్ సభ్యులు గ్రామ పెద్దల పర్యవేక్షణలో గ్రామ ప్రజల సహకారంతో శ్రీరామనవమి వేడుక జరుగుతుందని తెలియజేశారు శ్రీరామనవమి కి సంబంధించి పనులు బుధవారం నుంచి ప్రారంభమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జనసేన విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఊడి చక్రవర్తి, గ్రామ సర్పంచ్ నాగరత్నం సూరిబాబు, వైస్ ఎంపీపీ రత్నం రమణ, జనసేన సీనియర్ నాయకులు మోపాడ సత్య ప్రసాద్, స్కూల్ కమిటీ చైర్మన్ పచ్చికారి ఈశ్వరరావు, వడ్డీ శ్రీను, గ్రామ టిడిపి అధ్యక్షులు కలిమి సత్తిబాబు, ఆచారి, , పందూరి నర్సింగరావు, కలిమి శేఖర్, ములకపాక నానాజీ, సేనాపతి నాగేశ్వరరావు, వనం తుంబర నారాయణమూర్తి, గజాల నానాజీ, భీమరాజు, శ్రీరామ యూత్ సంఘ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# శత శాతం ఉద్యమి సభ్యత్వ నమోదు : జనసేన సాధక్ ఐటీ టీం కో-ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్



**అల్లూరి జిల్లా పాడేరు , మార్చి 25 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా,పాడేరు నియోజకవర్గం లో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు సతశాతం జనసేన ఐటి టీం కోఆర్డినేటర్ సీ. హెచ్ అనిల్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి సాధక్ బాధ్యతగా ఉద్యమి సభ్యత్వ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ముందుగా నాకు ఇటువంటి అవకాశం కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు,సృజనాత్మకత అకాడమీ చైర్మన్,జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వెయ్యాలని,పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, సభ్యత్వ విధానాన్ని పవన్ కళ్యాణ్ భావజాలాన్ని వివరించాలన్నారు.జనసేన ఉద్యమి సభ్యత్వం తీసుకోవడం అంటే కేవలం ఒక రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వడం మాత్రమే కాదు. సమాజంలో గౌరవం,జనసేన కార్యకర్తలు ప్రజలకు సేవ చేయాలనే తపనతో ముందుకు వస్తారని ఒక నమ్మకం ఉందని,సమస్యల పై స్పందించి అవసరమైనప్పుడు సహాయం చేయడం వల్ల ఉద్యమి సభ్యులకు ప్రత్యేక గౌరవం లభిస్తుందని తెలిపారు.అంతే కాకుండా పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం పబ్లిక్ మీటింగ్స్,సేవా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాల్లో ఉద్యమి సభ్యత్వం తీసుకున్న వారికి ముఖ్యమైన బాధ్యతలు ఇస్తారు.మన నాయకత్వానికి పార్టీ కమిటీల్లో స్థానం పొందాలంటే సభ్యత్వం తప్పనిసరి అవసరం అని, క్రమంగా పనిచేసే వారికి నాయకత్వ అవకాశాలు కూడా వస్తాయని,వివరణ ఇచ్చారు.జనసేన ఉద్యమి సభ్యత్వంలో అత్యంత ముఖ్యమైన అంశం భీమా రక్షణ..కార్యకర్తలకు అనుకోని ప్రమాదాలు జరిగితే వారి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుంది... ప్రమాదవశాత్తూ మరణం సంభవిస్తే 5 లక్షల బీమా, రెండు కళ్ళు లేదా రెండు చేతులు లేదా,రెండు కాళ్ళు కోల్పోతే 5 లక్షలు బీమా వర్తిస్తుంది...ఒక కన్ను లేదా ఒక చేయి లేదా ఒక కాలు కోల్పోతే 2 లక్షల 50 వేలు బీమా,ప్రమాదవశాత్తూ పూర్తి వైకల్యం కలిగితే 5 లక్షల బీమా,ప్రమాదంలో గాయపడిన కార్యకర్తలకు 50,000 వరకు వైద్య చికిత్స బీమా కూడా అందిస్తారని తెలిపారు...సమాజంలో మార్పు కొరకు ప్రతి ఒక్కరూ ఉద్యమి సభ్యత్వంలో భాగస్వామ్యం అవ్వాలని కోరారు...రాష్ట్రంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన సూచనల మేరకు మరి కొద్ది రోజులు సభ్యత్వం జరుగుతుందని,ఈ అవకాశాన్ని పార్టీ నేతలు,వీర మహిళలు,జనసైనికులు, సాధక్ లు,సద్వినియాగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు...సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని నాకు అందించిన ఉద్యమి సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు... అలాగే ఉద్యమి నూతన సభ్యత్వం కొరకు ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డు, మీ ఫోటో,మీ ఫోన్ నెంబర్ సభ్యత్వ రుసుము 400.ఉద్యమి సభ్యత్వ రెన్యువల్ కొరకు మీ ఆధార్ కార్డు రుసుము 400 ఫోన్ 9704990680 కు పంపి ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరుతున్నామన్నారు.

## నూతన బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లకు నెట్ వర్క్ సేవలు అందించాలి: బిఎస్ఎన్ఎల్ అధికారులకు వైసిపి వినతి పత్రం



**డుంబ్రిగుడ, మార్చి 25 ( మనం న్యూస్ ) :** గిరిజన ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఎస్ఎన్ఎల్ టవర్లకు తక్షణమే నెట్ వర్క్ సేవలు అందించాలని వైసిపి మండల నాయకులు వంతాల గురు నాయుడు అధికారులకు కోరారు. ఈ మేరకు బుధవారం విశాఖపట్నం బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ టెలికాం జిల్లా కార్యాలయంలో డిజిఎం ఆర్ఎస్ పట్నాయక్, ఎజిఎం ఎస్ రాంబాబులకు వినతి పత్రం సమర్పించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, డుంబ్రిగుడ మండలంలోని సొవ్వ పంచాయితీ పరిధిలో కమలబంధ, చమండపాడు, కరకవలస (కొట్రగొంది), కిరిడివలస గ్రామాలతో పాటు గసబ పంచాయితీ పరిధిలో మొర్రిగుడ, నువ్వగుడ, గొందివలస, సిరసగుడ గ్రామాలు అలాగే సాగర పంచాయితీ టిక్కిలిబెడ్డ, వసబంధ తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన బిఎస్ఎన్ఎల్ టవర్లు నెట్వర్క్ సేవలు ప్రారంభం కాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆయన తెలిపారు. దీనిపై స్పందించిన అధికా రులు, గ్రామాలకు ఇం టర్నెట్, మొబైల్ నెట్వర్క్ అందించే బిఎస్ఎన్ఎల్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్ మధ్యలో తెగిపోవడం వల్ల ఆయా టవర్లకు నెట్వర్క్ సేవల ప్రారంభంలో ఆలస్యం జరుగుతోందని తెలిపారు. తెగిన బిఎస్ఎన్ఎల్ కేబుల్ సమన్వయ త్వరితగతిన పరిష్కరించి, కొత్తగా ఏర్పాటు చేసిన బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లకు నెట్ వర్క్ సేవలు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

## ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట



**ఆనందపురం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** భీమిలి నియోజకవర్గ శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అతని ప్రతినిధి చిక్కాల విజయ్ బాబు బుధవారం ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. దీనితో మానసిక ప్రశాంతత కలగడమే కాకుండా ఎటువంటి ఒత్తిడిల నైనా సమర్థవంతంగా ఎదుర్కోవచ్చున్నారు సాంప్రదాయ రీతిలో విజయబాబుకు పురోహితులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో ఆనందపురం మండల పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు, సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు ,జనసేన మజ్జి శ్రీను,రమేష్ నాయుడు ,మాజీ సర్పంచ్ బాలి అయ్యప్ప , బంకు రాజు ,కోరాడ అధినారాయణ ,కన్నయ్య లతో పాటు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన నాలుగవ జాతీయ సెమినార్

**చింతపల్లి మార్చి 25 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి గత రెండు రోజులుగా క్రీడలలో పోషకాహారం మానసిక ఆరోగ్యం మరియు వ్యక్తిత్వ వికాసం పాత్ర, అనే అంశంపై ప్రధాన వక్తలు ప్రొఫెసర్ రాజేష్ కుమార్ ఎల్పి లక్ష్మీకాంత్ రాథోడ్ మరియు సునీల్ ముగింపు ఉత్సవంలో భాగంగా దేశ నిర్మాణానికి యువత చాలా కీలక పాత్ర పోషిస్తుందని తెలియపరిచారు. కార్యక్రమ అధ్యక్షులు గా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అలవర్చుకోవాలని మరియు వ్యక్తిత్వాన్ని అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు.

## సంతకాల సేకరణలో భాగంగా ఎస్ కోట ఎమ్మెల్యే సంతకం సేకరణ



**దేవరపల్లి , మార్చి 25 ( మనం న్యూస్ ) :** దేవరాపల్లి నుండి కొత్తవలస రోడ్డు మార్గం మధ్యలో కృష్ణా రాయుడుపేట దగ్గర బ్రిడ్జి ప్రారంభోత్సవం కార్యక్రమం లో మాడుగుల నియోజవర్గం శాసనసభ సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి ,ఎస్ కోట నియోజకవర్గం శాసనసభ్యులు కోళ్ళ లలిత కుమారి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ కోట నియోజక వర్గం శాసనసభ సభ్యులు కోళ్ల లలిత కుమారి జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా కేక్ కటింగ్ చేయిస్తూ శుభకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమం అనంతరం తారువ టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు అల్లు సరోజ శ్రీనివాసరావు నేతృత్వంలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని లో ఎస్ కోట నియోజకవర్గ శాసనసభ సభ్యులు కోళ్ల లలిత కుమారి, అబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ సంతకం చేస్తూ గత ప్రభుత్వం వైఫల్యాలను వైఎస్ఆర్పిపి నాయకుల తీరును ఎండగడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు వట్ల తమకున్న అభిమానాన్ని చాటుతూ లక్ష సంతకాలు లో భాగంగా సంతకం చేసారు. ప్రజా మద్దతు సంఘీ భావం, చంద్రబాబు నాయుడు పై అభిమానం ముఖ్యమంత్రి అభివృద్ధి కి మద్దతుగా వందలాది మంది సంతకాలు చేశారు, వైసీపీ నేతలపై ఆగ్రహం గత పాలక విధానం పట్ల తమ నిరసనను సంతకం ద్వారా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్, దేవరాపల్లి ఎక్స్ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ రిజర్వాయర్ చైర్మన్ పోతల పాత్రుడు నాయుడు, దేవరాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, కే కోటపాడు మండల పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పిఓని బదిలీ చేసి, రెగ్యులర్ పిఓ ని నియమించాలి



**పార్వతిపురం, మార్చి 25 ( మనం న్యూస్ ):** ఎల్.టి.ఆర్. కేసులు ఫైల్ చేసి రెండు సంవత్సరములు అవుతున్నప్పటికి ఐటీడీఏ పీఓ కి ఎన్నిసార్లు చెప్పిన కూడా పట్టించుకో కుండా కాలయాపన చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు అధికారి గిరిజనేతరులకే యెక్కువ కొమ్ము కాస్తున్నట్లు గా అనిపిస్తోంది. షెడ్యూల్ ఏరియా లో గిరిజన చట్టములను గిరిజన హక్కులను సరైన సమయంలో లో అమలు చెయ్యడం లో విఫలం చెందిన మరియు గిరిజన బాలికల మినీ గురుకులం పాచిపెంట లో సక్రమంగా లేని గా భాధ్యతలను నిర్వహిస్తున్నా ఇంచార్జి హెచ్.ఎం. కమ్ వార్డెన్ విషయం లో ఏటువంటి చర్యలు చెప్పకుండా కాపాడుతూ గిరిజన బాలికలకు నష్టం చేయడమే కాక పార్వతీపురం షెడ్యూల్ ఏరియా లోని గిరిజన బాలికల హాస్టల్లో సరైన భాధ్యత చర్యలను చేపట్టడం లో విఫలం చెందినందున ఈ పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ని మార్చి వేసి, మా షెడ్యూల్ ఏరియా లో ఉన్నా చట్టములను సమయం లో అమలు చేసే అధికారిని నియమించి LTR కేసులని త్వరిత గతిన పరిష్కరించి గిరిజన హక్కులను షెడ్యూల్డ్ ఏరియాలో రక్షించమని కోరుతున్నాము. Go ms no: 57 ఎఫ్.వం 01/03/2014 ను అనుసరించి గిరిజన సబ్ప్లాన్ ఏరియా (షెడ్యూల్డ్ ఏరియా) లో గిరిజనుల అభివృద్ధి విషయం లో ప్రాజెక్ట్ ఆఫీసర్ పూర్తి బాధ్యత వహించాలి అని గిరిజన సంఘ నాయకులు ప్రతినిధి నిమ్మక సింహాచలం, ఐటీడీఏ ఎన్జీవో టీటీఎస్ రాము మరియు మన్యం గిరిజన సేవా సంఘం అధ్యక్షులు మంచాల ఈశ్వరరావు , మండల గిరిధర్ రావు, మువ్వల పుష్పారావు, ఆర్ఎస్ రాయుడు గిరిజన సంఘ నాయకులు పత్రిక ముఖంగా తెలిపారు.

## చింతలపూడిలో పీపుల్స్ హేల్త్ సోసైటి ఆధ్వర్యంలోమెగా వైద్య శిబిరం




**దేవరాపల్లి, మార్చి 25 ( మనం న్యూస్ ) :** చింతలపూడి పంచాయతీ సచివాలయం వద్ద పీపుల్స్ హేల్త్ సోసైటి ప్రజా ఆరోగ్య వేదిక అనకాపల్లి వారిచే బుధవారం నాడు మేగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది దీనికి విశాఖపట్నం మెడికవర్ హస్పిటల్ డాక్టర్స్ రాజు డాక్టర్ సాయిచరణ్ పుష్పగిరి ఐ ఫౌండేషన్ కంటి వైద్య నిపును రాజు మరియు కేర్ ఆసుపత్రికి చేందిన కంటి వైద్య నిపునులు కిరణ్ కూమార్ ప్రజా ఆరోగ్య వేదిక సంస్థ నాయకులు కె వి పి చంద్ర మోలి వైద్య సేవలు అందించారు అనంతరం వారు మాట్లాడారు వైద్య ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి మనిషిని ఉరుకుల పరుగుల తీస్తు జీవితంలో కుటుంబా పోషణ కోసం పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీ కావు. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు వలన తీవ్ర జబ్బుల పాల వుతున్నారు. వైద్యం ఖరీ దైన సరుకుగా మారింది. సామాన్య ప్రజలకు వైద్యం అదని ద్రాక్షలా మారింది. ఈ పరిస్థితుల్లో పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం బిపి షుగర్ నేత్ర పరీక్ష స్త్రీలకు గర్భాయ ముఖ ద్వారా క్యాన్సర్ ఇ సి జి పరిక్షలు చేయడం జరిగింది సూమారుగా 120 మంది వరకు సేవలు అందించం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి టి దొర పాపారావు యం ఎర్రు నాయుడు జె ఈశ్వరరావు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ : టీడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా



**గాజువాక , మార్చి 25 ( మనం న్యూస్ ) :** గాజువాక శాసన సభ్యులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సీతంపేట నివాసంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వారి నుండి అనేక వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలతో ఆత్మీయంగా మమేకమవుతూ, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## ఆన్-లైన్ బెట్టింగుతో జీవితాలను నాశనం చేసుకోవద్దు : ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం, మార్చి 25 ( మనం న్యూస్ ) :** ఆన్-లైన్ బెట్టింగు యాపులతో మరియు ఆఫ్-లైన్ బెట్టింగుతో జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, పిలుపునిచ్చారు. ఈ నెల 28 నుండి ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆన్-లైన్, ఆఫ్-లైన్ క్రికెట్ బెట్టింగులకు పాల్పడేవారు, ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని, ఆర్థికంగా జీవితాలను నాశనం చేసే బెట్టింగుల జోలికి పోవద్దని ప్రజలు, యువతను ఎస్పీ హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - బెట్టింగు యాపుల వినియోగం వలన ఆర్థికంగా ఎక్కువగా నష్టం కలిగిస్తాయని, సాఫీగా సాగిపోతున్న జీవితాలను నాశనం చేస్తాయన్నారు. చిన్న మొత్తాలతో ప్రారంభించిన బెట్టింగులు, ఆశక్తి పెరిగే కొద్ది పెద్ద మొత్తంలో డబ్బులను బెట్టింగుకు పెట్టి, చివరకు ఆర్థికంగా పెద్ద మొత్తంలో నష్టపోతారన్నారు. బెట్టింగుల్లో ఎదురైన ఓటముల వలన నష్టాన్ని అధిగమించేందుకు మరింత ఎక్కువ పెట్టుబడులు పెట్టడం మరియు మరిన్ని అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. బెట్టింగు యాపులను ప్రారంభంలో సరదాగా వినియోగించి, చివరకు అదే వ్యసనంగా



మారే పరిస్థితులకు చేరుకొంటారన్నారు. ఒకసారి బెట్టింగులకు అలవాటు పడిన వ్యక్తులు తమ ఆలోచనలన్నీ బెట్టింగు మీదనే పెట్టి, ఆర్థిక నష్టాలతో చివరకు కుటుంబ సభ్యులతో గొడవలకు దారితీస్తుందని తెలిపారు. బెట్టింగులకు అలవాటుపడిన వ్యక్తులు కుటుంబ అవసరాలను నిర్లక్ష్యం చేస్తూ, సంపాదనంతా బెట్టింగుల్లోనే పోగొట్టుకొనే ప్రమాదం కూడా ఉందన్నారు. బెట్టింగుల తో డబ్బులను పోగొట్టుకొని మానసిక ఒత్తిడికి గురవుతారని, నిరాశ, ఆత్మన్యూనత భావాలతో చివరికి ఆత్మహత్యా ప్రయత్నాలకు దారితీస్తాయన్నారు. బెట్టింగులతో నిత్యం సమయాన్ని గడపడం వలన కుటుంబ సభ్యులు, స్నేహితులకు దూరం కావడమే కాకుండా, విలువైన సమయాన్ని వృధా చేస్తూ, అభివృద్ధికి దూరమవుతారని ప్రజలను హెచ్చరించారు. ఈ తరహా బెట్టింగు యాపులను వినియోగించడం, ఆఫ్-లైన్ బెట్టింగులకు పాల్పడడం చట్ట విరుద్ధమని, ఎవరైనా బెట్టింగులకు పాల్పడి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని, ఈ తరహా కేసుల్లో నిందితులకు జైలు శిక్షలు, పెద్ద మొత్తంలో జరిమానాలు తప్పవన్నారు. కావున, ప్రజలు, ముఖ్యంగా యువత తమ జీవితాలను నాశనం చేసే బెట్టింగు యాపుల జోలికి పోవద్దన్నారు. బెట్టింగులతో డబ్బులు సంపాదించవచ్చు అనే అత్యాశతో బెట్టింగులకు పాల్పడే కంటే ఆర్థిక భద్రత కోసం కష్టపడి పని చేయడం, న్యాయబద్ధంగా సంపాదించిన నగదును సద్వినియోగం చేసుకోవడం ఉత్తమమైన మార్గమని ప్రజలకు సూచించారు. ఆన్-లైన్ లేదా ఆఫ్-లైన్ బెట్టింగులకు పాల్పడేవారి సమాచారాన్ని డయల్ 112/100 లేదా స్థానిక పోలీస్ స్టేషనుకు సమాచారం అందించాలని ప్రజలను ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కోరారు.

## కుర్మా రావుపై సస్పెన్షన్ రద్దు చేసిన ప్రభుత్వం

- తక్షణమే విధుల్లో చేరాలని జీవో జారీ

- వాస్తవాలు ప్రభుత్వానికి తెలిసేలా ప్రత్యేక శ్రద్ధ చూపిన మంత్రి అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం , మార్చి 25 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్‌లో గ్యాస్ట్రోఎంటరైటిస్ ఘటన నేపథ్యంలో సస్పెండ్ చేయబడిన కమిషనర్ హెచ్. కుర్మా రావును తిరిగి విధుల్లోకి తీసుకురావడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు సభ్యుల కమిటీ సమగ్రంగా విచారణ జరిపి, వ్యాధి వ్యాప్తికి ప్రధాన కారణం తాగునీటి పైప్‌లైన్‌లో లీకేజీలు, పర్యావరణ సమస్యలేనని నివేదికలో స్పష్టం చేసింది. ఈ నివేదికలను పరిశీలించిన ప్రభుత్వం, కుర్మా రావుపై విధించిన సస్పెన్షన్‌ను రద్దు చేసి, వెంటనే అమల్లోకి వచ్చేలా శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా మంగళవారం పునర్నియమించింది. ప్రస్తుతం జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ కు అప్పగించిన అదనపు బాధ్యతలను కూడా ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ నిర్ణయం తీసుకోవడంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కీలకంగా వ్యవహరించి, వాస్తవ పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో ప్రత్యేక శ్రద్ధ చూపినట్లు తెలిసింది. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం ప్రజల్లో సానుకూల స్పందనను పొందుతోంది.

## దిగ్విజయంగా పశువైద్య శిబిరం నిర్వహణ

**విశాఖ , మార్చి 25 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చినగదిలి మండలం విజిని గిరి గ్రామంలో నిర్వహిం చిన పశు వైద్య శిబిరం విజయ వంతమై ంది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి అపర్ణ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమములో సుమారు 100 పశువులకు బెలామిల్, డిక్రిస్టిసిన్, మెలోనెక్స్, రుమేరిక్, ఎవిల్, ఎన్రో ఫ్లోక్సాసిన్, యూటరిన్ ఎక్బోలిక్స్, లివర్ సప్లిమెంట్స్, డీవార్మింగ్ టానిక్స్, డయేరియా టాబ్లెట్స్ తదితర ముఖ్యమైన, అత్యవసరమైన పశు ఔషధాలను పశు పెంపకం దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొల్లి శోభ, సభ్యులు పి.జీవ, ఎస్.రాంబాయి, వై.లలిత కుమారి, ఎన్.శోభ, సిబ్బంది బి.రవి కుమార్, కార్యదర్శులు ఎ.చంద్రశేఖర్, ఎం.ధనలక్ష్మి, వెటర్నరీ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్స్ ఎం.చంద్ర శేఖర్, ఎస్. శ్రీనివాసరావు, ఎ.రవికుమార్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ ఎ.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం

**- భీమిలి సిఐ తిరుమలరావు**



**భీమినిపట్నం, మార్చి 25 ( మనం న్యూస్ )** అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన స్థానిక రిసార్ట్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. భీమిలి సీఐ తిరుమల రావు ఆదేశాల మేరకు రిసార్ట్ వద్ద 'హెచ్చరిక బోర్డు'ను ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా రిసార్ట్ నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు సాగుతుండటం తో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, రిసార్ట్ యాజమాన్యం నిబంధనలు అతిక్రమిస్తే సీజ్ చేస్తామని బోర్డు ద్వారా స్పష్టమైన హెచ్చరికలు




జారీ చేశారు.

శాంతిభద్రతల విషయంలో రాజీ పడం: సీఐ ఈ సందర్భంగా సీఐ తిరుమల రావు మాట్లాడుతూ "పర్యాటకం పేరుతో అసాంఘిక పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదు. ప్రతి రిసార్ట్ యాజమాన్యం చట్టానికి లోబడి నడుచుకోవాలి. నిఘా నిరంతరం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలు అడ్డగా మారిన ఈ రిసార్ట్ ను మూసివేయబడింది. చట్టాన్ని వ్యతిరేకిస్తూ నిబంధనలు పాటించకుండా ఉల్లంఘనకు పాల్పడి ఎవరైనా ఈ రిసార్ట్ ను తెరిచిన యెడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీంతోభీమిలి పోలీసుల తీసుకున్న ఈ మెరుపు చర్యతో తీర ప్రాంత రిసార్ట్ నిర్వాహకు ల్లో కలవరం మొదలైంది.